
మంగళవారం 21, జనవరి 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





గద్దెనెక్కిన పెద్దన్న! 18



# తొలిరోజే సీఎం బిజీ

## స్విస్ కంపెనీలతో భేటీలు, పెట్టుబడులకు ఆహ్వానం

- ఏపీలోని అవకాశాలను వివరించిన చంద్రబాబు
- ఉత్సాహంగా సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన
- జ్యూరిచ్‌లో ఘన స్వాగతం పలికిన ప్రవాసాంధ్రులు 2
- కాకతాళీయంగా కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు



## మళ్లీ జన్మ ఉంటే..

# తెలుగుబిడ్డగానే పుడతా



- తెలుగుజాతిలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నా
- ఉద్యోగాలు చేయడం కాదు... ఇచ్చే స్థాయికి ఎదగాలి 3
- రాష్ట్రాభివృద్ధిలో ఎన్‌ఆర్‌ఐల భాగస్వామ్యం అవసరం
- వర్క్‌ఫ్రం హోం హబ్‌గా ఏపీని మారుస్తాం..
- జ్యూరిచ్‌లో తెలుగు పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు

## గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు

# కొత్త రూపు



- ఆదాయంతోపాటు జనాభా ప్రాతిపదికను జోడించి కొత్త గ్రేడ్లు
- గ్రేడ్ల ఆధారంగా సిబ్బంది కేటాయింపు
- గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందితో సమన్వయం
- అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు కమిటీ ఏర్పాటు 7
- అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయం

## చంద్రబాబు కృషితోనే

# విశాఖ ఉక్కుకు ఊపిరి

- భారీ ప్యాకేజీతో స్టీల్ ప్లాంటుకు జవసత్వాలు
- గత ప్రభుత్వంలో ఎలా అమ్మాలన్న దానిపైనే ఆలోచన
- నేడు వైసీపీ నేతలు నీతులు చెప్పడం హాస్యాస్పదం 6
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా



రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు బృందం జ్యూరిచ్‌లో అక్కడి తెలుగు పారిశ్రామికవేత్తలతో భేటీ అయింది. పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా ఉందని, పెద్ద ఎత్తున ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు, లోకేష్ పిలుపునిచ్చారు. 'జాబ్స్ ఫర్ తెలుగు' కార్యక్రమంలో భాగంగా ఏపీలోనూ, యూరప్‌లోనూ ఉద్యోగ, ఉపాధి, పెట్టుబడి అవకాశాలపై తెలుగు పారిశ్రామికవేత్తలు ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఇప్పటి వరకు పశ్చిమాసియా, అమెరికా దేశాలకు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు తరలివెళ్లారని, ఇప్పుడు యూరప్‌లోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వర్కర్లకు ఇమ్మిగ్రేషన్ పాలసీలు అనుకూలంగా మారుతున్నాయని తెలిపారు.

## ఏపీ ఆర్థిక వ్యవస్థలో..

# ప్రవాసాంధ్రుల కీలకపాత్ర

- 2023లో దేశంలోనే అత్యధికంగా రూ.40వేల కోట్ల రెమిటెన్స్ 4
- బ్రాండ్ సీబీఎన్‌తో ఏపీకి తరలి వస్తున్న ప్రముఖ కంపెనీలు
- యూరప్ దేశాల్లో అవకాశాల కోసం ఎక్స్‌పోర్ట్/ఇంపోర్ట్ సెల్ ఏర్పాటు
- జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరా ఆత్మీయ సమావేశంలో మంత్రి లోకేష్

# ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ

- మంత్రి లోకేష్‌ను కలిసిన స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు
- 15 రోజుల్లోనే అనుమతులు మంజూరుచేస్తామని మంత్రి హామీ 5

## ఏపీ ఫార్మా రంగంలో

# స్విస్ పెట్టుబడులకు సహకరించండి

- భారత అంబాసిడర్ మృదుల్ కుమార్‌కు మంత్రి లోకేష్ వినతి
- సీఎం చంద్రబాబుతో కలిసి అంబాసిడర్‌తో మంత్రి లోకేష్ భేటీ 5

## ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డి కేంద్రాలు

- ఏర్పాటు చేయాలని స్విస్ పారిశ్రామికవేత్తలను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం 5
- పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల వాతావరణం: మంత్రి లోకేష్



వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు కోసం జ్యూరిచ్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు క్షణకాలాన్ని కూడా వృధా చేయలేదు. జ్యూరిచ్‌లో దిగిన మరుక్షణం హిల్టన్ హెూటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. నెస్లే, ఏబీబీ, నోవార్టీస్‌వంటి దిగ్గజ స్విట్జర్లాండ్ కంపెనీలు ఇప్పటికే భారత్‌లో పెట్టుబడులు పెట్టాయని, మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్టు సీఎం చంద్రబాబుకు మృధుల్ కుమార్ వివరించారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు.



# తొలిరోజే సీఎం బిజీ

- స్విస్ కంపెనీలతో భేటీలు, పెట్టుబడులకు ఆహ్వానం
- ఏపీలోని అవకాశాలను వివరించిన చంద్రబాబు
- ఉత్సాహంగా సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన
- జ్యూరిచ్‌లో ఘన స్వాగతం పలికిన ప్రవాసాంధ్రులు
- కాకతాళీయంగా కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు



జ్యూరిచ్ (చైతన్య రథం): వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తొలిరోజు పర్యటనలో వరుసగా పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించారు. ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హెూటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. నెస్లే, ఏబీబీ, నోవార్టీస్‌వంటి దిగ్గజ కంపెనీలతో సహా ఇప్పటివరకు 350కు పైగా స్విట్జర్లాండ్ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాయని, మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని మృధుల్ కుమార్ వివరించారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్ కుమార్‌కు ముఖ్యమంత్రి చెప్పారు. వర్క్ ఫ్రం హోం విధానంలో స్విట్జర్లాండ్‌కు కావాల్సిన సేవలను అందించేందుకు అన్నిరంగాలకు చెందిన నైపుణ్య యువత ఏపీలో ఉన్నారని తెలిపారు.

## స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో భేటీ

తమ భేటీ అనంతరం మృధుల్ కుమార్ స్విట్జర్లాండ్‌కు చెందిన నాలుగు ప్రముఖ సంస్థల సీఈవోలు, ఇతర ముఖ్యులను సీఎం చంద్రబాబుతో సమావేశపరిచారు. మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ అయిన 'స్విస్‌మెన్' సెక్రటరీ జనరల్ రౌల్ కెల్లర్, పాలిమర్ ప్రాసెసింగ్ రంగానికి చెందిన 'ఓర్లికాన్' సీఈవో మార్కస్ టకే, హై క్వాలిటీ ఇండస్ట్రియల్ కాంపోనెంట్స్ అండ్ కస్టమ్ ఇంజినీర్డ్ సొల్యూషన్స్ సంస్థ అయిన 'ఆంగ్స్ట ఫిస్టర్' సీఈవో ఎరిచ్ స్మిడ్, టెక్స్‌టైల్స్ రంగానికి చెందిన 'స్విస్ టెక్స్‌టైల్స్' హెడ్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ ఎక్స్‌టెర్నల్ ఎఫైర్స్ జార్న్ వాన్ డెర్ క్రోన్‌కు రాష్ట్రంలో పెట్టుబడులకుగల విస్తృత అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలను వినియోగించుకునేందుకు ఏపీకి రావాలని ఆహ్వానించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో అంతులేని అవకాశాలు

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కానీ మాన్యుఫాక్చరింగ్ కోసం సౌకర్యాలు కల్పించడం, కీలక రంగాల్లో ఇన్నోవేషన్ కోసం ఏపీలోని యూనివర్సిటీలతో స్విస్ రీసెర్చ్ సంస్థలు కలిసి పనిచేయడం, ఇన్నోవేషన్ హబ్‌లు -ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు 'స్విస్‌మెన్' కంపెనీ ముందుకురావాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో అడ్వాన్స్ కోటింగ్ సెంటర్ ఆవశ్యకత ఉందని, అలాగే ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఎనర్జీ, టూలింగ్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయని, పరిశోధన కోసం ఏఎం సెంటర్ నెలకొల్పవచ్చని... వీటిని 'ఓర్లికాన్' వినియోగించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. అడ్వాన్డ్ సీలింగ్ సొల్యూషన్స్ ప్లాంట్, యాంటీవైబ్రేషన్ సిస్టమ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయొచ్చని 'ఆంగ్స్ట ఫిస్టర్'కు తెలిపారు. ఏపీలోని టెక్స్‌టైల్ రంగంలో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కోసం రావాల్సిందిగా 'స్విస్ టెక్స్‌టైల్స్'ను సీఎం ఆహ్వానించారు.

## జ్యూరిచ్‌లో అపూర్వ స్వాగతం

దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు ముందుగా జ్యూరిచ్ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందానికి జ్యూరిచ్ విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి జ్యూరిచ్ రావడంపై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కాసేపు వారితో ముచ్చటించి ఉత్సాహ పరిచారు.

## కలుసుకున్న ఇరు రాష్ట్రాల సీఎంలు

జ్యూరిచ్ విమానాశ్రయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అనుకోకుండా కలుసుకున్నారు. ఒకరికి ఒకరు ఎదురుపడటంతో ఇరువురు కూర్చుని మాట్లాడుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి, రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది.

స్విట్జర్లాండ్‌లో భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో ముఖ్యమంత్రి బృందం భేటీ




జ్యూరిచ్ ఎయిర్‌పోర్టులో కాకతాళీయంగా కలిసిన తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి



చైతన్యరథం





# మళ్లీ.. తెలుగుబిడ్డగానే పుడతా

జ్యూరిచ్/ స్విడ్జర్లాండ్ (చైతన్య రథం): 'నిత్య స్ఫూర్తి నిచ్చే తెలుగు జాతిలో పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నా. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుబిడ్డగానే పుడతా. నేనెక్కడున్నా నా మనసు తెలుగుజాతి కోసమే తపనపడుతుంది' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు జ్యూరిచ్‌లో తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

- తెలుగుజాతిలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నా
- ఉద్యోగాలు చేయడం కాదు... ఇచ్చే స్థాయికి ఎదగాలి
- రాష్ట్రాభివృద్ధిలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యం అవసరం
- వర్క్‌ఫ్రం హోం హబ్‌గా ఏపీని మారుస్తాం..
- జ్యూరిచ్‌లో తెలుగు పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు

మనవాళ్లకే అవకాశాలెక్కువ

'రాజకీయాల్లోకి వచ్చేందుకు యువతను ఎక్కువగా ప్రోత్సహించా. ఏ దేశమైనా యువతవల్లే అభివృద్ధి చెందుతుంది. యూరప్‌లోని 12 దేశాలనుంచి ఈ సమావేశానికి మీరంతా వచ్చారు. గతంలో నేను ఇక్కడి ఎయిర్ పోర్టుకు వస్తే ఎవరూ ఉండేవారు కాదు. ఒకప్పుడు యూరప్‌లో తెలుగువారు ఉండేవారు కాదు. మన వాళ్లు చాలా తెలివైన వాళ్లు. ఎక్కడ అవకాశాలుంటే అక్కడికి వెళ్తారు. ఊహించని అవకాశాలు భారతీయులకు వస్తాయి. అందులో తెలుగువారు అగ్రస్థానంలో ఉంటారు. యూరప్ మొత్తం వయసు సమస్యతో ఇబ్బంది పడుతోంది. ప్రపంచంలో మనవాళ్లకు ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి. ప్రపంచంలో ఎన్ని దేశాలున్నాయో అన్నిచోట్లా భారతీయులు, తెలుగువారి ఆనవాళ్లు తప్పకుండా ఉంటున్నాయి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## నాకోసం మీరు చేసిన పోరాటం మర్చిపోలేను

'ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉంటారని నా జీవితంలో ఊహించలేదు. అవకాశాలు అందిపుచ్చుకుని విదేశాలకు వచ్చారు. నన్ను జైలుకు పంపిన సమయంలో మీరు పోరాడిన తీరు నేను చూశాను. ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉన్నారా? అనిపించింది. 53 రోజులపాటు నా కోసం మీరు ఉద్యమం చేశారు. రాజకీయాల్లో ఉండటానికి అర్హత లేని వ్యక్తి అధికారంలో ఉంటే ఏమైందో గత ఐదేళ్లలో చూశాం. రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఎన్నికల సమయంలో ప్రపంచంలో ఎక్కడున్నా వచ్చి ఓట్లు వేసి మమ్మల్ని గెలిపించారు. ఇది నా జీవితంలో మర్చిపోలేను. పౌరులను తయారు చేయడంలో గతంలో చాలామంది నాయకులు బాధ్యత తీసుకున్నారు. సింగపూర్ ఒక మత్స్యగ్రామం. అలాంటి దేశాన్ని పబ్లిక్ పాలసీలతో అడ్వాన్స్ దేశంగా పాలకులు మార్చారు. ఏపీ అంటే వ్యవసాయం అని మాత్రమే అనుకున్నారు. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. 1993లో ఇంటర్నెట్ రెవల్యూషన్ వచ్చింది. 1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాను. ఆ సమయంలో ఎవరూ చేయని సాహసం చేశాను. రెండవ తరంలో సంస్కరణలు ప్రారంభించి ఐటీకి ప్రాధాన్యమిచ్చా. ఎవరికీ



తెలియని సమయంలో ఐటీ గురించి మాట్లాడాను. పిల్లల్ని చదివిస్తే కోట్లు సంపాదిస్తారని చెప్పాను. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంవల్ల తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం దేశంలో అందరికంటే ఎక్కువ ఉంది. దీనికి కారణం నాడు నేను వేసిన పునాది.

## ఉద్యోగాలిచ్చేస్థాయికి తెలుగుజాతి ఎదగాలి

'మనవాళ్లు ఉద్యోగాలు చేయడం కాదు. ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని ఎప్పుడూ చెప్పేవాణ్ని. రెండోతరంలో ఎంట్రప్రెన్యూర్‌కు ఆనాడు పునాది వేశానని గర్వంగా చెప్తున్నా. ఆడపిల్లలను చదివించాలని, వివక్ష చూపించొద్దని చెప్పా. కాలేజీ సీట్లలో, ఉద్యోగాల్లో 33 శాతం ఆడబిడ్డలకు రిజర్వేషన్లు పెట్టాను. ఏ ఐటీ కంపెనీకి వెళ్లినా ఇప్పుడు అమ్మాయిలు ఎక్కువగా కనబడుతున్నారు. ఇప్పుడు అన్ని దేశాల్లో జనాభా సమస్య వచ్చింది. జపాన్‌లాంటి దేశం ఇండియానుంచి మ్యాన్ పవర్ కావాలని మొదటిసారి అడుగుతోంది. సరైన సమయంలో నిర్ణయం తీసుకోకపోతే సంపద సృష్టించినా, టెక్నాలజీ ఉన్నా ఎవరు అనుభవిస్తారు? 2047 నాటికి భారత్ ఆర్థికంగా ప్రపంచంలో మొదటి, రెండో స్థానాల్లో ఉంటాం. 2 కోట్లమంది తెలుగువాళ్లు ప్రపంచ దేశాలకు వెళ్తే దున్నేస్తారు. మీరు ఇక్కడే ఉండండి. మరింత విస్తరించండి. అభివృద్ధి చేయాలంటే దగ్గరే ఉండాల్సిన పనిలేదు. ఫోన్ ద్వారా కూడా అవుతుంది. తెలుగువారు ప్రపంచమంతా ఉండాలి. కర్మభూమిని పట్టించుకోవాలి. జన్మభూమికి అవకాశాలు కల్పించాలి. ఈ రెంటినీ సమాంతరంగా తీసుకెళ్లాలి' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## వర్క్‌ఫ్రం హోమ్ హబ్‌గా ఏపీ

'ఎవరు ఏ రంగంలో రాణించాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఉండకూడదు. రాజకీయాల్లో ఉండి డబ్బులు సంపాదిస్తే ఎప్పటికీ గౌరవం రాదు. కుటుంబం రాజకీయాలపై ఆధారపడకూడదని ఒకటి రెండుసార్లు విఫలమైనా హెరిటేజ్ స్థాపించి గౌరవంగా ఉన్నాం. నేను రాజకీయం చేస్తే నా సతీమణి వ్యాపారం చూస్తుంది. లోకేష్ కూడా రాజకీయాలు చేస్తుంటే బ్రాహ్మణి వ్యాపారాలు చూస్తున్నారు. సంపద సృష్టించడం కష్టం కాదు. 2047నాటికి నెంబర్‌గా తెలుగుజాతి ఉండాలనేదే నా సంకల్పం. వ్యవసాయం, కూలీ కుటుంబాల నుంచి వచ్చాం. ప్రపంచలో ఎక్కడికెళ్లినా రాణిస్తున్నాం. ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రకటిస్తే ఏంచేయాలో ఆలోచించి మన వాళ్లను కాపాడుకోగలిగాం. మనం వచ్చిన మార్గాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల కోసం నాడు ఫైళ్లు పట్టుకుని తిరిగాను. కారణం మన వాళ్ల భవిష్యత్తు కోసం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

## సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి

'నాడు బిల్‌గేట్స్‌ను నేను కలవాలంటే కుదరదని చెప్పారు. ఐదు నిమిషాలు సమయం కావాలని వెళ్లాను. కానీ నేను చెప్పింది వింటూ నలభై నిమిషాల సమయమిచ్చారు. నేను ఏమి చేయాలని బిల్‌గేట్స్ అడిగారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో పెట్టాలని కోరాను. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌కు రావడంతో మన తెలుగు బిడ్డ సత్య నాదెళ్ల సీఈఓ అయ్యారు. ప్రతి ఎన్నికల్లో గెలిస్తే రాష్ట్రాన్ని ఎక్కడికో తీసుకెళ్లొచ్చు. కేంద్రంలో మోదీ 3వసారి పీఎం అయ్యారు. గుజరాత్‌లో బీజేపీ 5వసారి గెలిచింది. 2004లో కూడా మనం గెలిచివుంటే తెలుగు జాతి ఊహకు కూడా అందనంత స్థాయిలో ఉండేది. కానీ అదృష్టం ఏంటంటే నా తర్వాత వచ్చిన పాలకులు హైటెక్ సిటీ కూల్చలేదు. కానీ ఏపీలో మొన్న వచ్చిన పాలకులతో అమరావతి, పోలవరం అన్నీ పోయాయి. మీ శక్తి పెరిగితే మన తెలుగు సంస్కృతి నిలబడుతుంది. మీరు, మీ పిల్లలు తెలుగులోనూ మాట్లాడాలి. అవకాశాలను వెతికిపట్టి ఏపీని వర్క్ ఫ్రం హోమ్ హబ్‌గా చేయాలన్నది నా కోరిక. మహిళలు ఇంటి పనులు చూసుకుంటూనే ఐదారు గంటలు పని చేస్తే డబ్బులు సంపాదించవచ్చు. ఏఐని అందరూ అడాప్ట్ చేసుకోవాలి. విద్యుత్‌రంగంలో ఊహించని పరిణామాలు రాబోతున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ తయారవుతుంది. మీరు ఏపీ అభివృద్ధిలో భాగం కావాలి. నేను ఒక్క ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడటం లేదు. తెలుగుజాతి అభ్యున్నతి గురించి మాట్లాడుతున్నా. దేశానికి ఏదో చేయాలన్న సంకల్పంతో మోదీ పని చేస్తున్నారు. వికసిత్ భారత్ 2047తో కేంద్రం ముందుకెళ్తే... స్వర్ణాంధ్ర విజన్ 2047తో మనం ముందుకెళ్తున్నాం. మీకున్న నాలెడ్జ్‌తో సలహాలు ఇస్తే స్వీకరిస్తా. మీరు చూపించే ప్రేమ మర్చిపోలేను. మీ ఆదరణకు నేను ఎంత చేసిన తక్కువే' అని చంద్రబాబు అన్నారు.



చైతన్యరథం

## ఏపీ ఆర్థిక వ్యవస్థలో..

# ప్రవాసాంధ్రుల కీలకపాత్ర



- 2023లో దేశంలోనే అత్యధికంగా రూ.40వేల కోట్ల రెమిటెన్స్
- బ్రాండ్ సీబీఎన్‌తో ఏపీకి తరలి వస్తున్న ప్రముఖ కంపెనీలు
- యూరప్ దేశాల్లో అవకాశాల కోసం ఎక్స్‌పోర్ట్/ఇంపోర్ట్ సెల్ ఏర్పాటు
- జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరా ఆత్మీయ సమావేశంలో మంత్రి నారా లోకేష్

**దావోస్ /జ్యూరిచ్ (చైతన్యరథం):** రాష్ట్రంతో భావోద్వేగ బంధంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో ప్రవాసాంధ్రులు కీలక పాత్ర వహిస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 2023 ఆర్‌బిఐ డేటా ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్ఆర్ఐల ద్వారా భారతదేశం లోనే అత్యధికంగా 40,000 కోట్లకు పైగా రెమిటెన్స్ లను అందుకుందని అన్నారు. జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరా ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ...నా దృష్టిలో మీరు ఎన్ఆర్ఐలు..నాన్ రెసిడెంట్ ఇండియన్స్ కాదు... అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్ (MRI). తెలుగు ప్రవాసాంధ్రులు ఎక్కడ నివసిస్తున్నారనే దానితో సంబంధం లేకుండా తెలుగుదేశం పార్టీకి, ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారు. ఏపీలో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లినప్పుడు, అక్రమ అరెస్టులు జరిగినప్పుడు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో మీరు భారీఎత్తున చేపట్టిన నిరసనలను యావత్ భారతదేశం చూసింది. ఎన్ఆర్ఐలపై మాకు ప్రేమాభిమానాలు ఉన్నాయి. అందుకే గత ఎన్నికల్లో నలుగురు ప్రవాసాంధ్రులను ఎమ్మెల్యేలను చేయడమేగాక, మరికొందరికి నామినేటెడ్ పదవులు కూడా ఇచ్చామని మంత్రి లోకేష్ వివరించారు.

### ప్రపంచాన్ని ఏలే సత్తా తెలుగువారిదే

ఇక్కడ పరిస్థితులు చూస్తే నేను జ్యూరిచ్ లో ఉన్నానా, జువ్వలపాలెంలో ఉన్నానా అన్న అనుమానం కలుగుతోంది. జ్యూరిచ్‌లో ఇంతమంది తెలుగువారిని ఒకేచోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ప్రపంచాన్ని ఏలే సత్తా తెలుగువారికి మాత్రమే ఉంది. తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది విశ్వవిఖ్యాత స్వర్గీయ నందమూరి తారకరామారావు. తెలుగువారిని ప్రపంచపటంలో నిలబెట్టింది మన విజనరీ చంద్రన్న. ఆనాడు విజన్ - 2020 అంటే ఎగతాళి చేశారు. నాడు ఆయన చెప్పిన ప్రతి మాట ఇప్పుడు నిజమైంది. న్యూయార్క్‌లో చేతిలో ఫైల్‌తో చంద్రబాబు...వెనక ఆఫీసర్లు... ఆ ఫోటో గుర్తుందా...మొదటిసారి సీఎం అయినపుడు మన చంద్రన్న యువతకు ఉద్యోగాలు కల్పించాలి, పెట్టుబడులు తేవాలనే తపనతో విదేశాల్లో పర్యటించేవారు. దాని ఫలితమే ఈం రోజు మీరు చూస్తున్న హైదరాబాద్. ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ కంటే ఎక్కువ స్పీడ్‌తో ఆయన మళ్లీ పరుగెడుతున్నారు, మమ్మల్ని పరుగెత్తిస్తున్నారు. ఎన్నికల ముందు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం, దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇన్ని ఉద్యోగాలు కల్పిస్తామని ధైర్యంగా చెప్పలేదు, మేము చెప్పాం. మీ రాష్ట్రానికి ఎందుకు రావాలి అని అడిగితే నేను ఒకటే చెబుతున్నా... మా బ్రాండ్ సీబీఎన్ అని. సీబీఎన్ పేరు చెప్పగానే ప్రపంచంలో ఏ కంపెనీ గేట్లు అయినా తెరుచుకుంటాయి. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ సీబీఎన్. చంద్రబాబు నాయుడు ఒక పారిశ్రామికవేత్త అనే విషయం చాలా మందికి తెలియదు. నాలుగు కంపెనీలను స్థాపించి మూడు ఫెయిలయ్యాక, హెరిటేజ్ విషయంలో సక్సెస్ అయ్యారని మంత్రి లోకేష్ తెలిపారు.

### తెలుగువారు ముందుండాలన్నదే చంద్రబాబు లక్ష్యం

చంద్రబాబుని అరెస్టు చేసి జైలులో పెట్టినపుడు కూడా ఆయన ఎక్కడా అధైర్య పడలేదు. జీవితంలో ఆటుపోట్లు ఉంటాయి, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడితే అంతిమంగా విజయం లభిస్తుందనడానికి చంద్రబాబే ఉదాహరణ. గత ఎన్నికల్లో కలసికట్టుగా పోరాడి 94శాతం సీట్లు సాధించాం. గత అయిదేళ్లలో అమరావతి ఉద్యమం కొనసాగించాం. ఉక్రెయిన్‌లో తెలుగువారిని సురక్షితంగా తీసుకువచ్చాం.పార్టీ ఆఫీసులో ఎంపవర్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇచ్చాం. నేను హెచ్ఆర్‌డి మంత్రి అయ్యాక ఓంక్యాప్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. ఓవర్ సీస్‌లో బ్లూకాలర్ జాబ్స్ కోసం ఒకప్పుడు చంద్రబాబే ఓంక్యాప్‌ను ప్రారంభించారు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1గా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం. చంద్రబాబుతో పనిచేయడం అంత తేలికైన పనికాదు. ఎన్నికల సమయంలో ప్రవాసాంధ్రులు సెలవుపెట్టి భారత్‌కు వచ్చి కూటమి విజయానికి కృషిచేశారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర పునర్నిర్మాణానికి పనిచేయాల్సి ఉంది. కలసికట్టుగా పనిచేసి అయిదేళ్లలో ప్రపంచానికి ఏపీ అంటే ఏమిటో చేసి చూపిద్దాం. చట్టాలను ఉల్లంఘించిన వారిపై చర్యలకు వెనకాడం. రెడ్‌బుక్ పని మొదలైంది, పూర్తిచేసే బాధ్యత తనదని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### విద్య, ఉద్యోగం, నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి

విద్య, ఉద్యోగం, నైపుణ్యాలు దశాబ్దాలుగా తెలుగువారిని విదేశాలకు వలసవెళ్లి స్థిరపడేలా చేశాయి. ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ఈ మూడింటిని పునర్నిర్మించడం, ఆధునీకరించడంపై దృష్టిసారించింది. దీనివల్ల మన రాష్ట్ర యువత భవిష్యత్తులో వెలుపలకు వలస వెళ్లకుండా సొంతగడ్డపైనే సేవలందించాలన్నది మా అభిమతం. కొన్ని సంవత్సరాల క్రితం మేం బ్రెయిన్ డ్రెన్‌పై ఆందోళన చెందాం. ఇప్పుడు నైపుణ్యాభివృద్ధితో బ్రెయిన్ గెయిన్ చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం. భారత్‌కు చెందిన ప్రవాసుల్లోని నైపుణ్యాలను గుర్తించిన పలు బహుళజాతి సంస్థలు నేడు ఎన్ఆర్ఐలను తమ సంస్థల్లో కీలక పదవుల్లో నియమించేందుకు ఆసక్తిచూపుతున్నాయి. అలాగే భారత్‌లోని ఎంఎన్‌సిలు గల్ఫ్, యూరప్‌లో నివసిస్తున్న ఎన్ఆర్ఐ నిపుణులను రిక్రూట్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. తెలుగు సమాజానికి అవకాశాలను విస్తరించేందుకు అవసరమైన నెట్ వర్క్ ఏర్పాటులో ఏపీ ఎన్ఆర్‌టి చురుగ్గా పనిచేస్తోంది. గతంలో మన ప్రాంతానికి చెందిన ఐటి రంగ విద్యావంతులను యుఎస్ఎ, ఇతర నైపుణ్యం గల కార్మికులను గల్ఫ్ దేశాలు ఆకర్షించేవి. ఇటీవల కాలంలో యూరప్ దేశాల్లో ఐటి, స్కిల్డ్ వర్కర్స్‌కు పెద్దఎత్తున డిమాండ్ ఏర్పడుతోంది. ఈ అవకాశాలను మనం సద్వినియోగం చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు.



### ఓం క్యాప్‌ను పునర్నిర్మిస్తున్నాం

జపాన్, జర్మనీ వంటి దేశాల్లో ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఎన్నికల సమయంలో రాబోయే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీకి మేం కట్టుబడి ఉన్నాం. ఇందులో భాగంగా విదేశీ ఉద్యోగావకాశాల కోసం ఓమ్ క్యాప్‌ను పునర్నిర్మిస్తున్నాం. దేశం వెలుపల మరిన్ని ఉద్యోగాలు పొందడానికి యువతకు నైపుణ్యం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రాబోయే రోజుల్లో భారత్, ఐరోపా దేశాల మధ్య వాణిజ్యం ఏడాదికి లక్షకోట్ల రూపాయలకు పైగా ఉంటుందని ఒక అంచనా. అయితే ఇప్పటివరకు ఎన్ఆర్‌టిలు కేవలం వృత్తినిపుణులుగా మాత్రమే మిగిలిపోవడంతో వ్యాపార కార్యకలాపాల ప్రయోజనాలను పొందలేకపోయారు. యూరప్‌లో వాణిజ్య విధానాలు, లాజిస్టిక్ వంటి అంశాలను తెలుసుకొని అవకాశాలను అందిపుచ్చుకునేందుకు తెలుగు ప్రవాసులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. తెలుగు ప్రవాసులకు తగిన సహాయ, సహకారాలు అందించేందుకు ఏపీ ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ సంయుక్తంగా ఎక్స్‌పోర్ట్/ఇంపోర్ట్ సెల్‌ను ఏర్పాటు చేయబోతున్నాయి. యూరప్‌లో అవకాశాలను ప్రవాసాంధ్రులు సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన వనరులను ఎక్స్‌పోర్ట్/ఇంపోర్ట్ సెల్ అందుబాటులోకి తెస్తుందని మంత్రి లోకేష్ వివరించారు.

## చట్టసభల సమావేశాలు

# ఏడాదిలో కనీసం 75 రోజులు జరగాలి

- అఖిల భారత సభాపతుల సమావేశంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు



పాట్నా (చైతన్యరథం): శాసనసభల పని దినాలు తగ్గితే ప్రజాస్వామ్యం బలహీనమవుతుందని ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. 100కు పైగా సభ్యులున్న చట్టసభలు ఏడాదిలో కనీసం 75 రోజులు సమావేశాలు జరపాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరం కనీసం 75 రోజులు చర్చలు జరగడం అవసరమన్నారు. బీహార్ రాజధాని పాట్నాలో జరుగుతున్న 85వ అఖిల భారత సభాపతుల మహాసభలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తన ప్రసంగాన్ని తెలుగులో కొనసాగించటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆయన ప్రసంగం ద్వారా తెలుగు భాష గొప్పతనాన్ని, దాని చారిత్రక ప్రాధాన్యతను, ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారు. స్పీకర్ తెలుగులో మాట్లాడటంతో మహాసభలో ప్రత్యేకమైన ప్రశంసలు అందుకున్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను ప్రశంసిస్తూ, దేశవ్యాప్తంగా తెలుగువారి గౌరవాన్ని నిలబెట్టే విధంగా ఆయన ప్రసంగం సాగింది.

75 ఏళ్ల ప్రజాస్వామ్య ప్రయాణం గురించి మాట్లాడుతూ, "మన రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరించడం ప్రజాస్వామ్య బలానికి సూచన" అని అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రతి సవరణ మన ప్రగతికి ఎదురైన అడ్డంకులను తొలగించడానికి, రాజ్యాంగాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడిందని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 50 శాతం మంది కొత్త సభ్యులుగా ఎన్నికయ్యారని, వారు యువ నాయకులు, తెలివితేటలతో కూడినవారని అన్నారు. అయితే, సభ నియమాలు, పద్ధతులు వారికి కొత్త కావడంతో, వారికి అవగాహన తరగతులు నిర్వహించడం ద్వారా సభా విధుల గురించి తెలియజేస్తున్నామన్నారు.



## ఏపీ ఫార్మా రంగంలో

# స్విస్ పెట్టుబడులకు సహకరించండి

- భారత అంబాసిడర్ మృదుల్ కుమార్‌కు మంత్రి లోకేష్ వినతి
- సీఎం చంద్రబాబుతో కలిసి అంబాసిడర్‌తో మంత్రి లోకేష్ భేటీ




జ్యూరిచ్/దావోస్ (చైతన్యరథం): స్విట్జర్లాండ్‌లో వంద బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన ఫార్మా పరిశ్రమలో భాగమైన నోవార్టిస్, రోచె, లోన్జా, ఆల్కాన్ వంటి దిగ్గజ ఔషధ కంపెనీల యూనిట్లను ఏపీలో ఏర్పాటుచేసేందుకు మీ వంతు సహకారం అందించాలని ఆ దేశంలోని భారత రాయబారి మృదుల్ కుమార్‌ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హెూటల్‌లో మృదుల్ కుమార్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలసి మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... స్విట్జర్లాండ్‌లోని ఇంజినీరింగ్, ఐటీ, ఫార్మాస్యూటికల్స్, పారా మెడికల్ రంగాల్లో 27,300 మంది భారతీయులు పనిచేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విదేశీ పెట్టుబడులకు పూర్తి అనుకూలంగా ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన పారిశ్రామిక పాలసీలను ప్రకటించారు. మ్యానుఫ్యాక్చరింగ్, టెక్స్‌టైల్స్, మిషనరీ, హార్డ్ వేర్ అండ్ ఎలక్ట్రానిక్స్, రైల్ కాంపొనెంట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఫార్మా స్యూటికల్స్, వైద్య పరికరాల తయారీ పరిశ్రమల్లో విదేశీ పెట్టుబడులకు పలు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ఏపీలో స్కిల్ యూనివర్సిటీ, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. ఇందుకు ఏపీ-స్విట్జర్లాండ్ వర్సిటీల నడుమ పరస్పర సహకారాన్ని కోరుకుంటున్నాం. స్విస్‌లో యూనివర్సిటీ ఆఫ్ జ్యూరిచ్, యూనివర్సిటీ ఆఫ్ బాసెల్, యూనివర్సిటీ ఆఫ్ బెర్న్, యూనివర్సిటీ ఆఫ్ జెనీవా వంటి ప్రఖ్యాత వర్సిటీలు ఉన్నాయి. వివిధ రంగాల్లో నిపుణుల సేవల కోసం స్విట్జర్లాండ్ వర్క్ ఫ్రం హెూం అవకాశాన్ని కల్పిస్తోంది. కాస్ట్ ఎఫిషియన్సీ, టెక్నికల్ స్కిల్ గ్యాప్‌ను తగ్గించేందుకు ఏపీలో ప్రత్యేకించి మహిళల ప్రతిభ, నైపుణ్యాలను వినియోగించుకునే అవకాశం ఉంది. ఇందుకు మీవంతు సహాయ, సహకారాలను అందించాలని మంత్రి లోకేష్ కోరారు.

స్విస్ రాయబారి మృదుల్ కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం స్విట్జర్లాండ్‌కు చెందిన 350కి పైగా కంపెనీలు భారత్‌లో తమ యూనిట్లను ఏర్పాటు చేశాయని చెప్పారు. ఇందులో నెస్లే, ఎబిబి, నోవార్టిస్, యుబిఎస్, క్రెడిట్ స్యూస్, ఓసి ఒర్లికాన్, ఎస్టీ మైక్రో ఎలక్ట్రానిక్స్, క్యూన్ ప్లస్ నగెల్, ఫెయిన్ టూల్ వంటి కంపెనీలు ఉన్నాయని తెలిపారు. భారత్‌లోని స్విస్ కంపెనీల ద్వారా 1.3లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభించినట్లు చెప్పారు. అలాగే భారత్‌కు చెందిన టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, మహింద్రా వంటి కంపెనీలు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ సంస్థలు స్విట్జర్లాండ్‌లో తమ యూనిట్లను ఏర్పాటు చేశాయని, స్విట్జర్లాండ్ ఎఫ్‌డిఐలలో భారత్ కంపెనీల వాటా 4.36శాతంగా ఉందని తెలిపారు. భారత్‌లో 2020-21లో 7.3 శాతంగా ఉన్న స్విస్ ఎఫ్‌డిఐలు... కరోనా, ఇతర కారణాల వల్ల 2023-24 సంవత్సరానికి 1.14 శాతానికి తగ్గిపోయాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో స్విస్ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి తమవంతు సహకారాన్ని అందిస్తానని మృదుల్ కుమార్ తెలిపారు. ఈ భేటీలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టిజి భరత్, ఎపిఈడిబి సిఇఓ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

## ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డి కేంద్రాలు



- ఏర్పాటు చేయాలని స్విస్ పారిశ్రామిక వేత్తలను కోరిన సీఎం చంద్రబాబు బృందం
- పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల వాతావరణం: మంత్రి లోకేష్

జ్యూరిచ్ (చైతన్యరథం): వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రతినిధి బృందం జ్యూరిచ్ లోని హిల్డన్ హెూటల్‌లో స్విస్ పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏడునెలల క్రితం ఏర్పాటైన ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తోందని తెలిపారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటుచేసే సంస్థలకు 15రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసిందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉందని, 1053 కి.మీ.ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ, విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయని చెప్పారు. మరో ఏడాదిన్నరలో మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తాయి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డి కేంద్రాలు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్ టెక్ రంగాల్లో అధునాతన ఆవిష్కరణల కోసం ఏపీ విశ్వవిద్యాలయాలతో కలసి స్విస్ పరిశోధన సంస్థలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో స్టార్టప్‌లను ప్రోత్సహించడం, సాంకేతికత బదిలీల కోసం ఇన్నోవేషన్ హబ్, ఇంక్యుబేటర్లు ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో స్విస్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ మోడల్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఏపీ యువతలో నైపుణ్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. పూణేలో గెబిరిట్ తరహాలో ప్లంబింగ్ ల్యాబ్‌లు, శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్, స్విస్ మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ (స్విస్‌మెమ్/ఎస్‌డబ్ల్యుఐఎస్‌ఎస్‌ఎమ్ఈఎమ్) సెక్రటరీ జనరల్ రావోల్ కెల్లర్, ఒర్లికాన్ సీఈఓ మార్కస్ టకే, యాంగిస్ట్ ఫిస్టర్ సీఈఓ ఎరిక్ షెమిద్, స్విస్ టెక్స్ టైల్స్ ఎకనమిక్ అండ్ ఎక్సటర్నల్ ఎఫైర్స్ హెడ్ బోజర్న్ వాండర్ క్రోన్, హెచ్ఎస్‌బీసీ సీఈఓ స్టీవెన్ క్లైన్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్, ఏపీఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ ఏర్పాటు

- మంత్రి లోకేష్‌ను కలిసిన స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు
- 15రోజుల్లోనే అనుమతులు మంజూరుచేస్తామని మంత్రి హామీ




దావోస్/జ్యూరిచ్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రొఫెషనల్ గోల్ఫ్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా (పీజీఏ) - ప్రామాణిక గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్ ప్రతినిధులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు జ్యూరిచ్ వెళ్లిన మంత్రి లోకేష్‌తో స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు స్ట్రాటజిక్ గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫణి శ్రీపాద మాట్లాడుతూ... ప్రతిపాదిత ప్రపంచ స్థాయి గోల్ఫ్ సిటీ ఏపీలో ఏర్పాటైతే రాష్ట్రంలో పర్యాటకంతోపాటు ఆర్థికాభివృద్ధి చెందడమేగాక ప్రపంచ క్రీడా గమ్యస్థానంగా ఏపీ మారుతుందని అన్నారు. ప్రధాన నగరాల్లో ప్రణాళికాబద్ధమైన పీజీఏ-బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించేందుకు భారతీయ కంపెనీలతో తాము భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. 2007లో స్థాపితమైన స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ఉడ్స్ శంషాబాద్ ప్రాజెక్టులో 153 వృక్షజాతులకు చెందిన 4.5లక్షల చెట్లతో అతిపెద్ద మియావాకీ ఫారెస్టును సృష్టించిందని తెలిపారు. పర్యావరణ సహిత లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లలో తమ సంస్థ ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. శంషాబాద్ ప్రాజెక్ట్ విస్తరణ, గోవా వుడ్స్ ప్రాజెక్ట్, పీజీఏ-బ్రాండెడ్ గోల్ఫ్ సిటీ ఏర్పాటు తమ సంస్థ భవిష్యత్ లక్ష్యాలుగా వారు వివరించారు. తాము పీజీఏ కొలాబరేషన్‌తో గోల్ఫ్ సిటీ ఏర్పాటు చేస్తున్నందున ఆ సంస్థ గోల్ఫ్ నిపుణులను ధృవీకరించడ మేగాక ప్రధాన టోర్నమెంట్లను నిర్వహిస్తుందని తెలిపారు. పీజీఏకు ప్రపంచవ్యాప్తంగా 14 దేశాలలో 17బ్రాండెడ్ ప్రాపర్టీలు ఉన్నాయి. దాదాపు 29వేల మంది సభ్యులను కలిగి ఉండగా, వారు 60 దేశాలలో గోల్ఫ్ పరిశ్రమలో వివిధ హెూదాల్లో పనిచేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ...ఏపీ రాజధాని అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ స్థాయి నగరంగా రూపుదిద్దు కుంటోందని తెలిపారు. చంద్రబాబునాయుడు నేతృత్వం లోని ప్రజాప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేయడమేగాక దేశంలోని మరే రాష్ట్రంలో లేనివిధంగా ప్రోత్సహ కాలను అందజేస్తోందని చెప్పారు. పూర్తిస్థాయి బ్లూప్రింట్ తో వస్తే 15రోజుల్లో ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు అన్ని అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు.



చైతన్యరథం

# చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కు పరిరక్షణ

- భారీ ప్యాకేజీతో స్టీల్ ప్లాంటుకు జవసత్వాలు
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చారు
- ఇక వెంటిలేటర్‌పై ఉన్న ప్లాంట్‌ను గాడిన పెడతాం
- పూర్తి కెపాసిటీతో రెండేళ్లు నడిపితే సెయిల్‌లో విలీనం
- యాజమాన్యం, కార్మికులు సమష్టి కృషితో పనిచేయాలి
- గత ప్రభుత్వంలో ఎలా అమ్మాలన్న దానిపైనే ఆలోచన
- నేడు వైసీపీ నేతలు ప్రవచనాలు చెప్పడం హాస్యాస్పదం
- ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలతో ఆడుకోవద్దు జాగ్రత్త
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ దోపిడీ విధానాలకు బలై వెంటిలేటర్ దశకు చేరుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్లతో జీవం పోసిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలతో కలిసి మాట్లాడారు. కేంద్రం రూ.11,440 కోట్ల ఆర్థికసాయాన్ని అందించిన నేపథ్యంలో కీలకపాత్ర పోషించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర ప్రజలకు సెంటిమెంట్..దీనిని గౌరవించి కేంద్ర ఉక్కు పరిశ్రమల మంత్రి కుమారస్వామి సహకారం అందించారు. సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, నిర్మలా సీతారామన్, పురందే శ్వరి తమ వంతు కృషి చేశారు. ఉత్తరాంధ్రకు చెందిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు. విశాఖ ఎంపీ శ్రీభరత్ అందరినీ సమన్వయం చేస్తూ విశాఖ ఉక్కును కాపాడేందుకు శ్రమించారు. కూటమి ప్రభుత్వం సమష్టి కృషితో విశాఖ ఉక్కు పరిరక్షణ సాధ్యమైంది. కొనఊపిరితో ఉన్న విశాఖ ఉక్కును ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు, నిర్వాసితుల మనోభావాలు, కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని సమష్టి కృషితో కాపాడుకోగలిగాం. కేంద్రానికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్‌ను గుర్తించింది

ప్లాంటు కెపాసిటీ మొత్తాన్ని వినియోగించుకుంటేనే ప్లాంటు లాభాల బాటలో వెళుతుందని కేంద్రం గుర్తించి సహకరిస్తోంది. విశాఖ స్టీల్‌పై కేంద్రానికి నమ్మకం వచ్చింది. విశాఖ ప్రజల సెంటిమెంట్‌ను గౌరవించారు..గుర్తించారు, నాయకులు, కార్మికుల పోరా టాలు, నిర్వాసితుల ఆలోచనలకు అనుగుణంగా కేంద్రం రూ.11,440 కోట్లను విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ఇచ్చింది. ఈ ప్యాకేజీని కేంద్రం ప్రకటించే ముందు ముఖ్యమంత్రి, నాయకులు ప్లాంటు పూర్తి సామర్థ్యంతో రెండేళ్లు పనిచేస్తే దీన్ని సెయిల్‌లో విలీనం చేయడానికి అవకాశం ఉందని చెప్పారు. మా బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాం. ఇకపై యాజమాన్యం, కార్మికులు ప్లాంటును పూర్తి సామర్థ్యంతో నిర్వహించే బాధ్యతను సక్రమంగా నిర్వహించాలి. విశాఖ ఉక్కుకు వచ్చిన డబ్బులు ప్రజాధనం.. భవిష్యత్తు తరాలకు ఉద్యోగావకాశాలు పెంచాలనే ఉద్దేశంతో విశాఖ స్టీల్ ప్లాంటుకు కేంద్రం సహ కరిస్తోంది. ప్లాంటును పరిరక్షించే బాధ్యతను మేము తీసుకుంటాం. బాబు ఉంటేనే ప్లాం టు ఉంటుంది. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలి. కార్మికులు, యాజమాన్యం సమష్టి కృషితో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

## ఇచ్చిన మాట నిలుపుకున్నారు

0.5 మిలియన్ టన్నుల కెపాసిటీ ఉన్న ప్లాంటుకే రూ.15 వేల కోట్లు ఇచ్చారని కొందరు విమర్శిస్తున్నారు. ప్లాంటు రేటెడ్ కెపాసిటీకి అనుగుణంగా ప్లాంటును నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయి. విశాఖ స్టీల్ ప్లాంటును కొనఊపిరితో ఉన్న పరిస్థితి నుంచి రూ.11,440 కోట్లతో నిలదొక్కుకునేందుకు ఊతమిచ్చింది. గాజువాకలో ఎన్నికల సం దర్భంగా చంద్రబాబు సభకు వస్తున్న సందర్భంలో నేను, భరత్ విమానాశ్రయం నుంచి ఆయనను తీసుకొచ్చే సందర్భంలో విశాఖ స్టీల్ ప్లాంటు కార్మికులకు ఏం సమాధానం చెప్పాలని అడిగిన సందర్భంలో విశాఖ ఉక్కు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు ప్రకటించారు. చెప్పిన మాట ప్రకారం అండగా నిలబడ్డారు. హుద్ హుద్ సమయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ కు కరెంటు సరఫరా ఆగిపోతే ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి త్వరితగతిన కరెంటును త్వరగా పునరుద్ధరించి అండగా నిలబడి ప్లాంటుకు నష్టాలు రాకుండా కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు.

## ప్రజల మనోభావాలతో ఆడుకోవద్దు

కొంతమంది ఉద్యమాలు చేస్తున్నారు....కానీ వాళ్లు ఉద్యమాల మీదే ఆధారపడి బతుకుతున్నారు. ఉద్యమాలు ప్రజలను చైతన్యవంతం చేసేలా ఉండాలి. కానీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యమాలను వాడుకుంటున్నారు. విశాఖ ప్లాంటు మొత్తాన్ని సమూ లంగా నాశనం చేసి రాజధాని కట్టాలని చూసిన వాళ్లు నేడు విశాఖ స్టీల్ ప్లాంటు గురిం చి నీతిసూక్తులు మాట్లాడుతున్నారు. గత సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం గత ప్రభుత్వం తాలూకు ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాజీనామా చేసేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంటు స్థానంలో రాజధాని కట్టాలని జగన్‌రెడ్డి అన్న సందర్భంలో ఆయన రాజీనామా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు చెందిన 7 వేల ఎకరాలు అమ్మేద్దామని, గంగవరం పోర్టు అమ్మేద్దామని ప్రయత్నాలు చేయలేదా? అని ప్రశ్నించారు. ప్రజల మనోభావాలతో ఆటలొద్దని వైసీపీ నేతలను హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు భూములు ఇచ్చిన 8 వేల మంది నిర్వాసితులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. నేడు విశాఖ ఉక్కు ఉద్యమం నడుస్తుందంటే దానికి కారణం నిర్వాసితులే. వారి మనోభావాలతో ఆటలాడవద్దని కోరు తున్నాను. ఉద్యమాలు చేసేవాళ్లు ప్లాంటు ఫుల్ కెపాసిటీతో నడిచేలా సహకరించాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంటు రవాణాకు అనుకూలంగా ఉన్న ప్రాంతంలో నెలకొల్పారు.. దీన్ని పాడుచేయాలని చూడొద్దని హితవుపలికారు.

## సొంత గనులు, ఇంకా సాయానికి ప్రయత్నిస్తాం

విశాఖ స్టీలు ప్లాంటుకు సొంత గనులు వచ్చేందుకు కృషి చేస్తాం. ఇంకా అవస రమైన ఆర్థికసాయం కోసం ప్రయత్నిస్తాం. విశాఖ స్టీల్ ప్లాంటుకు అవసరమైన ప్రతి అవసరాన్ని తీర్చడానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం సిద్ధంగా ఉంది. విశాఖ స్టీల్ ప్లాంటును పూర్తిస్థాయిలో వినియోగించి ఫుల్ కెపాసిటీతో నడిపించడంతో కార్మికులు, యాజమాన్యం సమష్టిగా కృషి చేయాలి. మేం అన్ని విధాలా అండగా ఉంటాం. విశాఖ ప్లాంటుకు అవసరమైన, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మాంగనీస్ మైన్‌ను వైసీపీ ప్రభు త్వం ఎందుకు రెన్యూవల్ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చీపు రుపల్లి, సరిపల్లిలో ఉన్న శాండ్ మైన్‌ను ఎందుకు అప్రూవల్ చేయలేదో వైసీపీ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. క్వార్ట్జ్ మైన్‌ను ఎందుకు రెన్యూవల్ చేయలేదు? 50 ఏళ్ల ఒప్పం దం చేసుకున్న మైన్స్‌ను వైసీపీ ప్రభుత్వం ఎందుకు అప్రూవల్ చేయలేదు? అని నిల దీశారు. విశాఖ స్టీల్ ప్లాంటు అమ్మేద్దాం, వాటాలు కొట్టేద్దాం అని వైసీపీ నేతలు కుట్రపూ రితంగా గత ఐదేళ్లు వ్యవహరించారు. వైసీపీ నేతలే బహిరంగా చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మా నాయకుడు మాట్లాడొద్దనే విషయాన్ని మాతో చెప్పారు. యువనేత నారా లోకేష్ పాదయాత్ర చేసిన సందర్భంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌లో రాత్రిపూట బస చేసిన సందర్భంలో మా ఉత్తరాంధ్ర నేతలందరితో చర్చించి, స్టీల్ ప్లాంటు కార్మికులు, నాయకులతో చర్చించి విశాఖ ఉక్కు పరిరక్షణకు ఆ సమయంలో హామీ ఇచ్చారు. నేడు చేసి చూపించారని తెలిపారు. విశాఖ ఉక్కు పరిరక్షణే నా ఆశయం.. ఆ ఆశయం మేరకే ముందుకు వెళు తున్నాను. విశాఖ ఉక్కు కోసం టీడీపీలో రెండు తరాలు కృషి చేశాయి... చేస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కోసం తాను, గంటా శ్రీనివాసరావు, ఉత్తరాం ధ్ర టీడీపీ నేతలంతా చిత్తశుద్ధితో గత ఐదేళ్లలో పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తుచే శారు. అధికారంలోకి వచ్చాక సమష్టి కృషితో విశాఖ ఉక్కును పరిరక్షించాం. విశాఖ ఉక్కు విషయంలో వైసీపీ నేతలు పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి.. ప్రజలు మిమ్మల్ని చూసి నవ్వుతున్నారని గ్రహించాలని హితవుపలికారు.

# సీఎం చంద్రబాబుతోనే ప్రగతిపథంలో ఏపీ

జ్యూరిచ్, (చైతన్యరథం): సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి బాటలో పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. జ్యూరిచ్‌లో పారిశ్రామికవేత్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగువాళ్లు సాధించలేనిది ఏమీ లేదన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారని, తెలుగువాళ్లు ఏ దేశంలోనైనా ఎక్కడైనా రాణించగలరని అన్నారు. ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లను కలవాలనేదే చంద్రబాబు విధానమన్నారు. అన్ని రంగాల్లో చంద్రబాబే తమకు స్ఫూర్తి అని వెల్లడించారు.

-2019-24 మధ్య తెలుగు ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. ఇక భవిష్యత్ అంధకారమే అనుకునే సమయంలో తెలుగు ప్రజలంతా ఐకమత్యంతో ఊహించని విధంగా ఎన్నికల ఫలితాలు ఆవిష్కరించారన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏపీ ప్రజల్లో నమ్మకం కలిగిందన్నారు. దేశంలోనే కాక ప్రపంచంలో ఏ ప్రముఖ కంపెనీని చూసినా తెలుగువారే కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. డెన్మార్క్, బెల్జియం నుంచి నేరుగా ఏపీకి విమాన సర్వీసులు నడిచేలా కనెక్టివిటీ పెంచేందుకు ప్రణాళికలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు.



# సీబీఎన్ బ్రాండ్ వల్లే ఏపీకి పెట్టుబడుల వెల్లువ

**- టీజీ భరత్ వెల్లడి**

జ్యూరిచ్, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి దార్శనిక నేత చేతుల్లో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని ఏపీ పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సీనియర్లు, జూనియర్ల కలయికతో ఏపీ కేబినెట్ పటిష్టంగా ఉందన్నారు. రిలయన్స్, ఎన్టీపీసీ, టాటా లాంటి పెద్ద సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయన్నారు. ఏపీకి సీబీఎన్ అనే బ్రాండ్ ఉందన్నారు. ఆ బ్రాండే రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అన్ని సానుకూల పరిస్థితులున్నాయని మంత్రి భరత్ పేర్కొన్నారు.



# గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు

- ఆదాయంతోపాటు జనాభా ప్రాతిపదికను జోడించి కొత్త గ్రేడ్లు
- గ్రేడ్లు ఆధారంగా సిబ్బంది కేటాయింపు
- గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందితో సమన్వయం
- అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు కమిటీ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయం



అమరావతి (చైతన్యరథం): గ్రామీణ ప్రజలకు పంచాయతీ సేవలు నిరంతరాయంగా అందేలా చూడాలని, దీనికోసం సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని పంచాయతీరాజ్‌శాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని క్లస్టర్ గ్రేడ్ల విభజన జరిగిందని, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, గ్రామ పంచాయతీల్లో సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందాలన్నారు. పంచాయతీరాజ్‌శాఖ ఉన్నతాధికారులతో తన క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ల విభజనపై సోమవారం ఉప ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై చర్చించారు.

ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతోపాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారని, వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని ఉపముఖ్యమంత్రి నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటవుతుంది. జిల్లా యూనిట్ ప్రాతిపదికన 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని జిల్లా కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది. గ్రేడ్ల ఆధారంగా పంచాయతీ, సచివాలయ సిబ్బందిని పంపిణీ చేయడానికి మార్గదర్శకాలను రూపొందిస్తారు.

# ఫోర్జరీ డాక్యుమెంట్లతో వైసీపీ భూకబ్జాలు

- ప్రజావినతులకు క్యూ కడుతున్న బాధితులు
- గుంటూరులో టీచర్స్ ఉద్యోగాల పేరుతో టోకరా
- బుద్ధ మెగాషెక్త ఫౌండేషన్ రూ.45 కోట్లు స్వాహా
- పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, మేడా భాస్కర్‌రెడ్డిలు తమ గ్రామంలో ఎవరైనా చనిపోయినా, లేదా బతుకుదెరువుకు ఊరు విడిచి వెళ్లినా వారి భూములను కొన్నట్లు డాక్యుమెంట్లు సృష్టించి భూములు కబ్జా చేస్తున్నారని అన్నమయ్య జిల్లా ఒంటిమిట్ట మండలం పిఎస్.గుంటుకానిపల్లె గ్రామానికి చెందిన అవసాని రమణయ్య ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. తమ భూమిని కూడా అలాగే కొట్టేశారని వివరిస్తూ దీనిపై తాము కోర్టుకు వెళ్లగా కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని చెప్పారు. అయినా వైసీపీ కబ్జాదారులు తమపై దౌర్జన్యం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతిపత్రం అందజేశాడు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షరీఫ్, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ అర్జీలు స్వీక రించారు. విచారణ జరిపించి తగిన న్యాయం జరిగేలా చూస్తామని బాధితుడికి హామీ ఇచ్చారు. పలువురు అధికారులతో ఫోన్లలో మాట్లాడి వెనువెంటనే సమస్యల పరిష్కా రానికి కృషి చేశారు.

– మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అండతో తుమ్మా వెంకట కృష్ణారెడ్డి, ఆయన అనుచరులు ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి పేదలు, ప్రభుత్వ భూములు కొట్టేశారని గుంటూరు జిల్లా కొల్లిపర మండలం కొత్తబొమ్మువానిపాలెంకు చెందిన తుమ్మా శివరామిరెడ్డి ఫిర్యాదు చేశారు. వారి కబ్జాలపై అధికారులు విచారించి కబ్జా చేసిన భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు.

– చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనుచరులు రమేష్‌రెడ్డి, సిద్దారెడ్డి, మధు, డి.నరేంద్రలు దౌర్జన్యంగా తమ భూమిని ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని తిరుపతి జిల్లా తిరుపతి అర్బన్ మండలానికి చెందిన ఎస్.శామలాదేవి ఆవేదన వ్యక్తం చేసింది. ప్రహరీ గోడను కూడా ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయా లని వేడుకుంది.

– గుంటూరులో ఉన్న బుద్ధ మెగాషెక్త ఫౌండేషన్ వారు మెగా టీచర్స్ ఉద్యోగాల పేరుతో వందల మంది నిరుద్యోగులను మోసం చేశారని విశాఖపట్నం జిల్లా మధు రవాడకు చెందిన సునీత ఫిర్యాదు చేసింది. నిరుద్యోగుల నుంచి రూ.45 కోట్ల వరకు దండుకున్నారని.. ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. డీజీపీ ప్రత్యేక చొరవ తీసుకొని నిరుద్యోగులను మోసం చేస్తు న్న అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని వాపోయింది.

– 1969లో ప్రభుత్వం తనకు ఇచ్చిన భూమిని వైసీపీకి చెందిన వ్యక్తి తప్పుడు డాక్యుమెంట్లతో దౌర్జన్యంగా కొట్టేయాలని చూస్తున్నాడని అనంతపురం జిల్లా తాడిపత్రి కి చెందిన పి.నాగరంగయ్య ఫిర్యాదు చేశాడు. ఆయనపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

– గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో తమ స్వాధీనంలో ఉన్న భూములను బలవంతంగా తీసుకుని ఎటువంటి పరిహారం ఇవ్వలేదని ఏలూరు జిల్లా జంగారె డ్డిగూడెం మండలం లక్కవరం గ్రామానికి చెందిన కొంపల్లి వెంకట రవణమ్మ వేడుకున్నారు. అన్యాయంగా పామాయిల్ చెట్లను తొలగించి తమను నష్టపరిచారని.. దయచేసి తమకు న్యాయం చేయాలని వేడుకుంది.

– తన భూమి మరొకరి పేరుపై ఆన్‌లైన్ అయిందని ప్రకాశం జిల్లా పామూరు మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన యమ్మని వెంకటరత్నం తెలిపాడు. దానిని సరి చేసి తను పేరున ఆన్‌లైన్ చేయాలని విన్నవించాడు.

– తమ స్వాధీనంలో ఉన్న మెట్ట భూమిని కాపు శ్రీదేవి అనే మహిళ కబ్జా చేసిందని అనంతపురం జిల్లా కుందుర్తి మండలం యర్రగుంట గ్రామానికి చెందిన ఎం.మంజునాథ్ ఫిర్యాదు చేశారు. అధికారులు విచారించి దయచేసి తమ భూమిని కబ్జా నుంచి విడిపించాలని కోరారు.

– మన్యం జిల్లాలోని గరుగుబిల్లి మండలంలోని గిరిజన గ్రామాలకు నాగావళి బ్యారేజీ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 8 వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు 2019లో ముఖ్యమంత్రిగా నాడు చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేస్తే ఆ ఉత్తర్వులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి సాగు, తాగునీరు లేకుండా తీవ్ర అన్యాయం చేసిందని అక్కడి ప్రజలు మండిపడ్డారు. దయచేసి మళ్లీ నిధులు మంజూరు చేసి నీరు అందేలా చూడాలని ఆ గ్రామాలకు చెందిన రైతులు వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు.









# పక్షుల పండుగకు పోటెత్తిన పర్యాటకులు



- చివరిరోజు జన సంద్రంగా ఫ్లెమింగో ఫెస్టివల్స్
- వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున సందర్శకులు
- పులికాట్ సరస్సు, నేలపట్టు పక్షుల కేంద్రంలో రద్దీ
- పర్యావరణ సమతుల్యాన్ని కాపాడదాం: కలెక్టర్
- ఫెస్టివల్ నిర్వహణ అభినందనీయమన్న పర్యాటకులు
- భోజన ఏర్పాట్లు, ఇతర వసతులపై సంతోషం
- మంచి నిర్ణయమని సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

తడ/సూళ్లూరుపేట(చైతన్యరథం): ఫ్లెమింగో ఫెస్టివల్స్ సందర్భంగా చివరిరోజైన మూడో రోజు సోమవారం కూడా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం జనసంద్రంగా మా రింది, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున పర్యాటకులు తరలి వచ్చారు. తడ మండలం పరిధిలోని నేలపట్టు పక్షుల అభయారణ్యాన్ని కలెక్టర్ వెంకటేశ్వర్ సందర్శించి విద్యార్థులు, పర్యాటకులతో మాట్లాడి ఏర్పాట్లు, వారి అనుభూతిని అడిగి తెలుసుకున్నారు. పులికాట్ సరస్సులో పెలికాన్ పక్షులు చేపలను ఆహారంగా తీసుకు ని వాటి సంతతిని పెంపొందించు కుని తిరిగి వాటి సొంత ప్రాంతానికి వెళతాయని తెలిపారు. పులికాట్ పర్యావరణం ఒక విలక్షణమైన ఎకోలాజికల్ సిస్టమ్ కలిగి ఉంటుందని వివరించారు. ఈ సరస్సు, నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సూచించారు. నేలపట్టు పక్షుల అభయారణ్యాన్ని అందరూ సందర్శించి ప్రకృతిని ఆస్వాదించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని ఈ పరిసర ప్రాంతాల్లో వినియోగిం చరాదని కోరారు. పర్యాటకుల సందర్శ నార్థం వారికి గైడ్లను ఏర్పాటు చేయడంతో పాటు తగినంత భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు కల్పించడం జరిగిందని వివరించారు. చివరిరోజు ఇంత పెద్దఎత్తున అశేష జనసందోహం వచ్చి ప్రకృతిని ఆస్వాదించడం ఈ ఫెమింగో ఫెస్టివల్‌కు ఉన్న స్పందన ఎటువంటిదో తెలుస్తుందని అన్నారు. అనంతరం బైనాక్యులర్‌తో పక్షులను వీక్షించారు. అంతకుముందు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రాన్ని సందర్శించి పర్యాటకులతో ముచ్చటించా రు. సందర్శకులు అక్కడ ఏర్పాటు చేసిన ఆటలు, ఛాయాచిత్ర ప్రదర్శన, పర్యావరణ విజ్ఞాన కేంద్రంలో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. పక్షులను వీక్షించు టకు బారులు తీరారు. నేలపట్టు ప్రాంతంలో ఉన్న విదేశాల నుంచి వచ్చే రకరకాల పక్షులను చూసేందు కు తిరుపతి, నెల్లూరు జిల్లాల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి వచ్చారు.

## పక్క రాష్ట్రాల నుంచి పర్యాటకులు

అలాగే పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, ఇతర ప్రాంతాల నుంచి కూడా పక్షుల పండుగను వీక్షించేందుకు కుటుంబసమేతంగా వచ్చామని పలువురు తమ అను భూతిని వ్యక్తం చేశారు. ఇక్కడ అన్ని ఏర్పాట్లు చాలా చక్కగా ఉన్నాయని పేర్కొంటూ గైడ్‌ల ఏర్పాటుతో మంచి విజ్ఞానాన్ని అందిస్తున్నారని, విద్యార్థులకు భోజన వసతి కూడా కల్పించారని ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేశారు. సందర్శకుల రాకతో నేలపట్టు ప్రాం తం పండగ వాతావరణంతో నిండిపోయింది. ఇలాంటి పక్షుల పండుగ వీక్షించే అవకా శాలు చాలా అరుదుగా ఉంటాయని, ఐదేళ్ల తర్వాత ఫెమింగో ఫెస్టివల్‌ను నిర్వహించేలా ఆదేశాలిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. వైద్యశిబిరాలు, తాగు నీరు, భోజన వసతి, టాయిలెట్స్ ఇలా అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లను చక్కగా చేసేందుకు చర్యలు తీసుకున్న పర్యాటక మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఇటువంటి మంచి నిర్ణయాల వల్ల పర్యాట క ప్రాంతాలకు మరింత గుర్తింపు వస్తుందని తెలిపారు.

మరపురాని అనుభూతి

గూడూరులోని ఓ స్కూల్‌కు చెందిన ప్రదీప్త, రుచిత అనే విద్యార్థులు మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఇలాంటి కార్యక్రమాలు జరగటం చూడలేదని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వా త ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం విద్యార్థులకు ఆహ్లాదకరంగా ఉంటుం దని ఆనందం వ్యక్తం చేశారు. పక్షులను తిలకించిన ఈ అనుభూతిని మాటలలో చెప్ప లేని మరుపురాని తీయని జ్ఞాపకంగా పేర్కొంటూ ఇలాగే ప్రతి సంవత్సరం వేడుకలు జరి గితే ఎంతోమంది విద్యార్థులు సందర్శించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. స్థాని క ప్రజలు మాట్లాడుతూ ఈ కొలనులో పెలికాన్ వంటి ఎన్నో రకాల విలక్షణ పక్షులు ఉంటాయని, వాటిని చూడటం చాలా ఆనందంగా ఉందన్నారు. సుమారు మూడు నాలు గు మాసాలు పక్షులు ఈ ప్రాంతంలో ఉండటం వల్ల కుంటలలో ఉన్న నీరు, పొలాల మీదుగా ఈ పక్షులు వెళ్లినప్పుడు వాటి విసర్జిత వ్యర్థాలు సారవంతమైన నత్రజని కలిగి ఉండడం వల్ల వాటిని దేవత పక్షులు అని అంటుంటారని తెలిపారు. గత ప్రభు త్వంలో ఇలాంటి సందర్భాలు రాలేదని చెబుతూ ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహించేలా ఆదేశాలి చ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా, మాజీ మంత్రి పరసారత్నం, సంబంధిత అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.









చైతన్యరథం






పర్యాటక రంగాన్ని పరిశ్రమగా గుర్తించిన..

# సీఎం చంద్రబాబు విజన్ అమోఘం

## -జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్
## -ఘనంగా ముగిసిన ఫ్లెమింగో ఫెస్టివల్

సూళ్ళూరుపేట, (చైతన్యరథం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 కార్యక్రమాలు జిల్లాలో అత్యంత ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించామని మంత్రులు ఆనం రామనారాణరెడ్డి, అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి, సంక్షేమం, అభృవృద్ధి సమపాళ్లలో అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇది మంచి ప్రభుత్వం అని స్పష్టం చేశారు. మూడవ రోజు ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 కార్యక్రమ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, గౌరవ అతిథిగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణ రెడ్డి పాల్గొన్నారు. సోమవారం సూళ్లూరుపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించగా రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు ముఖ్య అతిథిగా, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు గౌరవ అతిథిగా హాజరవగా ఎంఎల్ఏ నెలవల విజయ శ్రీ, బొజ్జల సుధీర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, కొరుగొండ్ల రామకృష్ణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కొండయ్య, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జేసీ శుభం బన్సల్, మాజీ పార్లమెంటు సభ్యుడు నెలవల సుబ్రమణ్యం, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ శ్రీమంత్ రెడ్డి, శ్రీసిటీ ఎండి రవి సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 పక్షుల పండుగ నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు. మనం ప్రకృతిని, సంస్కృతిని గుర్తు పెట్టుకోవాలి. పర్యాటకం ను అభివృద్ధి పరచాలి. గత ప్రభుత్వ హయాంలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహించకుండా నిర్లక్ష్యం





చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ ఉన్న లీడర్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి పర్యాటక రంగాన్ని పరిశ్రమగా గుర్తించారని అన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధిలో ఉందంటే మన ముఖ్యమంత్రి ముందు చూపే అన్నారు. ప్రభుత్వం మంచి చేస్తున్నా కూడా ప్రతిపక్షాలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. పులికాట్ ముఖ ద్వారం వద్ద 100 కోట్లు నిధులతో పూడిక తీత ద్వారా మత్స్యకారులకు మేలు కలిగేలా చర్యలకు ప్రభుత్వం కట్టుబడి అడుగులు ముందుకు వేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ నెల18 నుండి 20 వరకు తిరుపతి జిల్లాలో ఘనంగా ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 వేడుకలు నిర్వహించు కున్నామని తెలిపారు. పర్యాటక శాఖ, అటవీ శాఖ సమన్వయంతో అందరూ ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా సహకారంతో ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను ఘనంగా నిర్వహించుకున్నామని అన్నారు.

ఎంఎల్ఏ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించబడలేదు. 2001 లో టిడిపి ప్రభుత్వంలో ప్రారంభించి నిర్వహించడం జరిగింది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫ్లెమింగో ఫెస్టివల్‌ను వైభవంగా నిర్వహించాలని సూచించారని, లోకేష్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ సహకారం చాల ఉందని తెలిపారు. ఎన్నో వేల కిలోమీటర్ల నుండి వలస వచ్చి ఇక్కడ పులికాట్ సరస్సు ఎంతో పర్యావరణం ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిదులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. పులికాట్ సరస్సు, అటకాని తిప్ప, బివి పాలెం బోటింగ్ తదితర టూరిస్ట్ ప్రదేశాలను మన జిల్లా ప్రజలే కాకుండా విద్యార్థినీ విద్యార్థులు, యువత , ప్రకృతి ప్రేమికులు, ప్రక్క రాష్ట్రాల ప్రజలు కూడా వచ్చి తిలకించి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయి విజయవంతం చేశారని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గత నవంబర్ నెలలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఫ్లెమింగో ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో, మీడియా, తదితరుల సహకారంతో ఈ నెల 18 నుండి 20 వ తేదీ వరకు తిరుపతి జిల్లాలో సూళ్లూరుపేట నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించుకున్నామని, అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తారలు పాల్గొని ప్లాస్టిక్ వాడకం వద్దని, సోషల్ మీడియాను సరైన విధంగా వాడాలని సందేశం ఇచ్చారు. అనంతరం మంత్రిని అధికార యంత్రాంగం సత్కరించింది. మూడు రోజులుగా నిర్వహించిన పలు క్రీడలలో గెలుపొందిన వారికి మొమెంటో ఇచ్చి సత్కరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కిరణ్మయి, ఆర్డి టూరిజం రమణ ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారి సూళ్లూరుపేట హారిక, సంబంధిత అధికారులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించండి.. కలెక్టర్‌కు నేతల విన్నపం

పామర్రు (చైతన్యరథం): తోట్లవల్లూరు మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో జరిగినటువంటి ప్రజా సమస్యల స్వీకార కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీకి రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం పలు సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. సోమవారం నియోజకవర్గమైన పామర్రు కలెక్టర్ మరియు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తోట్లవల్లూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాంతో కలిసి గురుమూర్తి కలెక్టర్ డీకే బాలాజీ కి వివరించారు. ప్రధానంగా తోట్లవల్లూరు మండలంలోని తోట్లవల్లూరు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న నివేసన స్థలాల సమస్యపై గురుమూర్తి శివరాములు కలిసి వినతి పత్రము అందజేశారు. మండలంలోని యాకమూరు మరియు బొడ్డపాడు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాల సమస్యపై కూడా నిధులు మంజూరు చేసి ప్రజలకు సకాలంలో ఇళ్ల స్థలాలు అందించే విధంగా ప్రభుత్వం నుంచి అనుమతులు ఇవ్వాలని వీరు కలెక్టర్ కు విన్నవించారు. అదేవిధంగా పెనమకూరు గ్రామంలో బందరు కాలువ, ఏనుగులకోడు పై ఉన్న వంతెన శిథిలావస్థకు వచ్చినదని తక్షణమే నిధులు మంజూరు చేసి కొత్త వంతెన నిర్మాణం చేయాలని కలెక్టర్ కు



చెప్పారు. తోట్లవల్లూరు మండలంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న మండలంలోని గరికపర్రు పాముల లంక తోట్లవల్లూరు (నార్త్) వల్లూరుపాలెం రొయ్యూరు లలో అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి వాటిని పూర్తి చేసే విధంగా సహకారం అందించాలని కూడా గురుమూర్తి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా తోట్లవల్లూరు మండల పరిధిలో ఉన్న తోట్లవల్లూరు దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు గరికపర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో అసంపూర్తిగా మిగిలి ఉన్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఆయా భవనాలను పూర్తిచేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రమైన తోట్లవల్లూరులో స్త్రీ శక్తి భవన నిర్మాణానికి స్థలం కేటాయించి ఆ స్థలంలో నూతన భవన నిర్మాణం చేసుకునేందుకుగాను నిధులు మంజూరు చేయవలసిందిగా ఆయన కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా తోట్లవల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నార్త్ వల్లూరు సౌత్ వల్లూరు మరియు దళితవాడ స్మశాన వాటికలకు నిధులు మంజూరు చేసి స్మశాన వాటిక లను అభివృద్ధి చేయాలని కూడా గురుమూర్తి కలెక్టర్ కు విన్నవించారు. ప్రధానంగా సౌత్వంలో ఏరియాలో స్మశాన వాటిక 80% పూర్తయిందని నిధులు లేని కారణంగా మిగిలిన వాటికి కూడా నిధులు మంజూరు చేస్తే దాన్ని పూర్తి చేస్తామని ఆయన కలెక్టర్కు చెప్పారు. అదేవిధంగా నార్త్ వల్లూరు ఏరియాలో స్మశాన వాటిక నిర్మాణానికి స్థలం ఉన్నప్పటికీ నిధులు లేకపోవడంతో దాని పనులను పూర్తి చేయలేకపోతున్నామని, అదేవిధంగా దళితవాడకు చెందిన స్మశవాటికలో జంగిల్ క్లియరెన్స్, ప్రహరీ గోడ నిర్మాణం, ఖనన సమయంలో అవసరాల కోసం షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని స్థానిక శాసనసభ్యులు వరల కుమార్ రాజా మరియు జిల్లా కలెక్టర్ కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్, జనసేన మండల అధ్యక్షులు శనివారపు కృష్ణ సుమన్ యాకుమూరు గ్రామ పార్టీ అధ్యక్షులు చొప్పరపు సుబ్రహ్మణ్యం తోట్లవల్లూరు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లూరు రాంబాబు తెలుగుదేశం నాయకులు తట్టుకూరి రమణ గోళ్ళ శివ దేవరపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ రంగంలో..

# కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలి

- సహజ వనరుల వినియోగంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- గనులశాఖ మంత్రుల జాతీయ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

భువనేశ్వర్ (చైతన్యరథం): సహజ వనరుల వినియోగంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు ఇచ్చారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో సస్టైనబుల్ మైనింగ్ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా నేషనల్ మైనింగ్ మినిస్టర్స్ మూడో కాన్ఫరెన్స్‌లో సోమవారం పాల్గొన్న మంత్రి రవీంద్ర మాట్లాడుతూ మైనింగ్ రంగంలో కొత్త లక్ష్యాలతో ముందుకు సాగినపుడు మాత్రమే మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఏపీలో మైనింగ్ రంగంలో ఉన్న అపార అవకాశాలు, క్రిటికల్ మైనింగ్ ఆవశ్యకతను వివరించారు. దేశస్థాయిలో మైనింగ్ శాఖల సదస్సుల ద్వారా రాష్ట్రాలు తమ సూచనలను,, పాలసీలను, అవసరాలను, ఆకాంక్షలను పరస్పరం పంచుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ప్రధాన మంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ్ యోజన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు, యువతలో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకునే అవకాశం లభిస్తోంది. డీఎంఎఫ్ ద్వారా రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాల పెంపు సహా సమగ్రాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. భారతదేశం గత 75సంవత్సరాల్లో స్టీల్, సిమెంట్, అల్యూమినియం వంటి అనేక ఉత్పత్తుల్లో మెరుగైన స్థానాన్ని సంపాదించింది. ఇనుప ఖనిజం, బాక్సైట్, లైమ్ స్టోన్ లాంటి లాంటి కీలక మినరల్స్ ఎగుమతిలో మనదైన ముద్ర వేసుకున్నామని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.

**ప్రాంతీయ వర్క్‌షాప్‌లు నిర్వహించాలి**

ప్రస్తుతం మారిన కాలానికి అనుగుణంగా సోలార్, విండ్, సెమీ కండక్టర్స్ లాంటి రంగాల్లో మనం ముందంజ వేయాల్సిన సమయం వచ్చింది. అందుకోసం క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తి, ప్రాసెసింగ్ పై దృష్టి సారించాలి. తద్వారా దిగుమతులపై ఆధారపడాల్సిన అవకాశం తగ్గుతుంది. పర్యావరణ పరిరక్షణ, క్రిటికల్ మైనింగ్ రంగంలో స్వయం సమృద్ధి సాధించడానికి పట్టణ మైనింగ్‌పై కూడా దృష్టి పెట్టాలి. రీ సైక్లింగ్ సహా కీలకమైన ఖనిజాల విభాగాల్లో అవగాహన కల్పించడం, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం ప్రస్తుతం అత్యంత అవసరం. గత ఏడాది ఏప్రిల్‌లో న్యూ ఢిల్లీలో జరిగిన క్రిటికల్ మినరల్స్ సమ్మిట్ మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ వర్క్ షాపులను నిర్వహించాలని కోరుతున్నా. క్రిటికల్ మినరల్స్ గుర్తింపు, వెలికితీత, ప్రాసెసింగ్‌పై లోతైన అవగాహన విషయంలో ఈ వర్క్ షాపులు ఎంతగానో ఉపయోగపడతాయి. అటువంటి వర్క్ షాపులను నిర్వహించేందుకు అవసరమైన సహాయ సహకారాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మా ప్రయత్నాన్ని విజయవంతం చేయడానికి గనుల మంత్రిత్వ శాఖ సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నా. నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ (ఎన్‌పీఈఏ) దేశంలో ఖనిజాన్వేషణకు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయం. అయితే సరైన విజన్ లేకపోవడం, ముందుగా గుర్తించకపోవడం కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ఎప్పటికప్పుడు వనరుల నిర్వహణకు సంబంధించిన సమాచారం అందించటం ఎన్‌పీఈఏలకు తప్పనిసరి చేయాలని గనుల మంత్రిత్వ శాఖను కోరుతున్నా. క్రిటికల్ మినరల్స్ పై నివేదికలను విశ్లేషించేందుకు అవసరమైన మానవ వనరులు




లేకపోవడంతో రాష్ట్ర డీఎంజీలు అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నాయి. అందువల్ల రాష్ట్ర డీఎంజీ అధికారులకు ప్రాక్టికల్ ఫీల్డ్ సెషన్‌లతో సహా జీఎస్ఐశిక్షణా సంస్థ రెగ్యులర్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాలు క్రిటికల్ మినరల్స్ గుర్తింపు, వాటి నిర్వహణకు తోడ్పాటు అందిస్తుంది. గనుల శాఖను బలోపేతం చేయడం, సవాళ్లను అధిగమించడం, అన్వేషణ, ఉత్పత్తి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో కేంద్ర మైనింగ్ శాఖతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. భారతదేశ మైనింగ్ రంగాన్ని మరింత ఉన్నత శిఖరాలకు నడిపించడంతో పాటుగా సుస్థిరమైన అభివృద్ధి సాధించడం ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# జాబ్‌మేళాలు సద్వినియోగం చేసుకోవాలి

**మంత్రి కొలుసు పార్థసారథి పిలుపు - ఆగిరిపల్లిలో మెగా జాబ్‌మేళాకు మంచి స్పందన**



నూజివీడు (చైతన్యరథం): రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ పరిధిలోని యువతి యువకులకు అమరరాజా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆగిరిపల్లి సమీపంలోని గోపాలపురం ఎన్ఆర్ఐ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వద్దకే వచ్చి ప్రముఖ సంస్థలు, కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే జాబ్‌మేళా ఒక గొప్ప అవకాశమని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివించిన తల్లిదండ్రులకు, ఎంతో కష్టపడి మీరు చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభించినప్పుడే విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరింత గౌరవం, తృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. చదువు పూర్తయిన అనంతరం ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ తిరిగే అవసరం లేకుండా కళాశాలల్లోనే జాబ్‌మేళాలు నిర్వహించి పలు సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించేలా కృషిచేస్తున్నమన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అభివృద్ధి పనుల ఫలితంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద సంస్థలు ముందుకొస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అనువైన పరిస్థితులు ఉండటం, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో పెద్ద ఎత్తున వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని, లక్షలాది మందికి వాటిల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెంకటరావు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు

- 24 గంటల్లోనే రైతులకు చెల్లింపులు
- 29,39,432 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- 5,99,952 మంది రైతులకు చెల్లింపులు
- మంత్రి నాదెండ్ల వెల్లడి



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సౌభాగ్యం కోసం చిత్తశుద్ధితో పని చేస్తోందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతు సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జగన్ ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించడంతో విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ ట్వీట్ చేశారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ, డబ్బుల చెల్లింపులో పకడ్బందీగా ముందుకు వెళ్లామని స్పష్టం చేశారు. రైతుల నుంచి 29,39,432 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగలిగామని అన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన 24 గంటలల్లోపే రూ.5,878.49 కోట్లు చెల్లింపులు చేయడంతో 5,99,952 మంది రైతుల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. జగన్ ప్రభుత్వం వరి రైతులను పెట్టిన ఇబ్బందులు, ధాన్యం సేకరించినా డబ్బులు చెల్లించకుండా బకాయిలు పెట్టిన విషయం అందరికీ తెలుసు అని చెప్పారు. జగన్ ప్రభుత్వం రైతులకు పెట్టిన రూ. 1674 కోట్లు బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందని మంత్రి నాదెండ్ల తెలిపారు.



# జాతీయ పోటీల్లో ఏపీ సత్తా చాటాలి

**శాప్ చైర్మన్ అనిమిని**

విజయవాడ (చైతన్యరథం): ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈనెల 28నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకూ జరిగే 38వ జాతీయ క్రీడాపోటీల్లో ఏపీ క్రీడాకారులు సత్తాచాటాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. విజయవాడ గుణదలలోని ఓల్గా ఆర్చరీ అకాడమీలో ఓల్గా ఆర్చరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెరుకూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కోచింగ్ క్యాంపును శాప్ ఛైర్మన్ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 38వ జాతీయస్థాయి పోటీల్లో ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించనున్న ఆర్చరీ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని అభినందనలు తెలియజేశారు. అనంతరం కృష్ణానదిలో ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీచ్ కబడ్డీ కోచింగ్ క్యాంపును శాప్ ఛైర్మన్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం నూతన స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని, ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో స్పోర్ట్స్ కోటాను 2శాతం నుంచి 3శాతానికి పెంచిందని, క్రీడాప్రోత్సాహకాలను భారీగా పెంచిందని వివరించారు. ఏపీ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. దానికి అనుగుణంగా క్రీడాకారులకు ప్రయోజనకరంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడావసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. క్రీడాకారుల భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను విస్తరింపజేయాల్సిన బాధ్యత క్రీడాకారులపైనే ఉందన్నారు.

**గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో..**

ఉత్తరాఖండ్‌లో ఈనెల 28వ తేదీ నుంచి జరిగే 38వ జాతీయ పోటీలకు సిద్ధమవుతున్న అథ్లెటిక్స్ మోడ్రన్ పెంటాథ్లన్ క్రీడాకారులను శాప్ ఛైర్మన్ రవినాయుడు సోమవారం కలిసి అభినందించారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు నిర్వహిస్తున్న కోచింగ్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ 38వ జాతీయస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనే లక్ష్యంగా, ప్రథమస్థానమే ధ్యేయంగా క్రీడాకారులు రాణించాలని సూచించారు. ఏపీకి అత్యధిక పతకాలు సాధించి దేశ వ్యాప్తంగా రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను ఇనుమడింపచేయాలన్నారు. క్రీడాకారుల భవితకు రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేయాలని శాప్ ఛైర్మన్ ఆకాంక్షించారు.

# ఆర్ధికాభివృద్ధిలో పోర్టులదే కీలకపాత్ర

- త్వరితగతిన వాటిని పూర్తిచేయాలి
- ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్లకు టెండర్లు
- అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశం
- పోర్టుల అభివృద్ధి-పురోగతిపై సమీక్ష



అమరావతి(చైతన్యరథం): సుదీర్ఘ తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి భవిష్యత్తులో పోర్టులు కీలకపాత్ర పోషిస్తాయని రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం మంగళగిరి ఏపీ మారిటైమ్ బోర్డు కార్యాలయంలో పోర్టుల అభివృద్ధి - పురోగతిపై ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో సీ పోర్టుల పాత్ర కీలకమని.. త్వరితగతిన వాటిని పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ముఖ్యం గా (ఈపీసీ) పద్ధతిలో చేపట్టిన మూడు పోర్టుల ప్రగతిని సమీక్షించి త్వరితగతిన ఆయా పోర్టులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫేజ్ 1లో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్ లు, ఫేజ్ 2లో తక్కువ ఖర్చుతో చేపట్టబోయే ఐదు ఫిషింగ్ హార్బర్లపై సూచనలు చేశారు. ఆరు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుపై అధికారులు ప్రస్తావిస్తూ గతంలో ఒకే ప్యాకేజ్ కింద టెండర్లు పిలవడంతో ఎవరూ ముందుకురాని పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో స్పందించిన మంత్రి వాటిని ఆరు ప్యాకేజీలుగా విభజించి టెండ ర్లు పిలవాలని సూచించారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులో గోడౌన్‌లు అద్దెకు ఇవ్వడం, గోడౌన్‌ల దీర్ఘకాలిక లీజులు, తాత్కాలిక లీజులపై కూడా సమీక్షించారు. అర్హత కలిగిన వారి లీజులు పొడిగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, సీఎఫ్‌వో డోలా శంకర్, ఏపీ మారిటైమ్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్ జి.వి.రాఘవరావు, కాకినాడ పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్ర తదితరులు పాల్గొన్నారు.

# సదరన్ జోనల్ కౌన్సిల్ అజెండాపై సమీక్ష

- రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చ
- లేవనెత్తాల్సిన అంశాలపై సీఎస్ సూచనలు



అమరావతి(చైతన్యరథం): త్వరలో జరగనున్న 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన ముసాయిదా అజెండా అంశాలపై సోమవారం రాష్ట్ర సచి వాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్ర విభజనకు సంబంధించి వివిధ పెండింగ్ అంశాలపై జోనల్ కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకువెళ్లి చర్చించేందుకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ముఖ్యంగా రాష్ట్ర విభజన చట్టంలోని షెడ్యూల్ 13లో పేర్కొన్న విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల విస్తరణ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగు ణంగా అప్‌గ్రేడ్ చేయడం, అమరావతి, రాజధానితో ర్యాపిడ్ రైల్ కనెక్టివిటీ ఏర్పాటు వంటి అంశాల్లో ఇప్పటివరకూ జరిగిన అభివృద్ధి, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర, రాయలసీమకు చెందిన ఏడు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం నుంచి సాయం ఇప్పటివరకూ అందిన సహాయం ఇంకా రావాల్సిన నిధులు అంశాలపై చర్చించారు. అంతేగాక రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద కేంద్రం నుంచి అందిన నిధులు ఇంకా అందాల్సిన నిధులపై కూడా అధికారులతో చర్చించారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన, వివిధ కేంద్ర విద్యా తదితర సంస్థలు ఏర్పాటు, అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నుంచి అందుతు న్న సహాయం తదితర అంశాలపై సమీక్షించి పూర్తిస్థాయిలో అప్‌డేటెడ్ సమాచారం అందించాలని ఆదేశించారు. ఇంకా సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తాల్సిన వివిధ అంశాలపై తగిన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఆర్‌సీ కార్యదర్శి ఎస్.బాలసుబ్రహ్మణ్యం, ఐఅండ్ఐ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్‌కుమా ర్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, అదనపు డీజీపీ ఆర్.కె.మీనా, టీఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఐజీ కోఆర్డినేషన్ ఎం.రవిప్రకాశ్, న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి, విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఆర్.కూర్మనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వా ల్, వ్యవసాయ, వైద్య ఆరోగ్యశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బి.రాజశేఖర్, ఎం.టి. కృష్ణబాబు, గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, పౌరసరఫరాల శాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఆర్థిక శాఖ కార్యదర్శి జానకి తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## సింగపూర్‌లో ఎన్టీఆర్‌కు ఘన నివాళి

సింగపూర్ (చైతన్యరథం): అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా, తెలుగుదేశం ఫోరం సింగపూర్ సభ్యులు నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ఎన్టీఆర్ జీవిత విశేషాలు, దేశానికి..రాష్ట్రానికి చేసిన మహత్తర సేవలు, ప్రజలపై ఆయనకున్న ప్రేమ, తెలుగుజాతి గౌరవం కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలను గుర్తుచేశారు. అతి తక్కువ సమయంలో ఈ కార్యక్రమానికి అత్యధిక మంది సభ్యులు పాల్గొని జయప్రదం చేయడం పట్ల నిర్వాహకులు అభినందనలు తెలిపారు. తెలుగుదేశం ఫోరం సింగపూర్ తరపున పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి అన్నివిధాలుగా సహకరించి అద్భుతమైన ఆతిథ్యం, రుచికరమైన వంటలను అందించిన సరిగమ రెస్టారెంట్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# క్రీడల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలి

- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పిలుపు
- జాతీయపోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు శాప్ చైర్మన్ అభినందన
- జగ్గయ్యపేటలో క్రీడల అభివృద్ధిపై ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌తో చర్చ

విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ నుంచి ఖేలో ఇండియా, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఏపీకి అత్యధిక పతకాలు సాధించి క్రీడల్లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పిలుపు ఇచ్చారు. ఈ నెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకూ జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని లడక్‌లో జరిగే 5వ ఎడిషన్ ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో భాగంగా ఏపీ నుంచి పాల్గొనే 20 మంది ఐస్ స్కేటింగ్ క్రీడాకారులు విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడుని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఐస్ స్కేటింగ్ కాంపిటేషన్‌కు సంబంధించి తీసుకున్న శిక్షణ, గతంలో సాధించిన విజయాల గురించి శాప్ చైర్మన్‌కు క్రీడాకారులు వివరించారు. ఐస్ స్కేటింగ్ క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి కల్పించాల్సిన మౌలిక వసతులు, ప్రోత్సాహకాలను అందజేస్తామని, పోటీల్లో అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను దేశవ్యాప్తంగా విస్తరింపచేయాలని శాప్ చైర్మన్ ఆకాంక్షించారు.

జూడో క్రీడాకారులకు అభినందన..

గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో గత డిసెంబర్ 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకూ జరిగిన క్యాడెట్ స్టేట్ జూడో టోర్నమెంటులో పసిడి పతకం కైవసం చేసుకున్న జూడో క్రీడాకారులు.. ఎన్టీఆర్ జిల్లా డీఎస్డీఓ అజీజ్‌తో కలిసి శాప్ చైర్మన్ రవినాయుడుని విజయవాడలోని శాప్ కార్యాలయంలో సోమవారం కలిశారు. మహారాష్ట్రలోని పూణేలో ఈనెల 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకూ జరిగే క్యాడెట్ బాయ్స్ అండ్ గర్ల్స్ నేషనల్ జూడో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్నట్లు శాప్ చైర్మన్ గారివారు తెలియజేశారు. ఈ సందర్భంగా జూడో క్రీడాకారులను రవినాయుడు అభినందించడంతోపాటు ఏపీకి అత్యధిక పతకాలు సాధించాలని సూచించారు.

యోగా క్రీడాకారుడికి అభినందనలు

యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ సింగపూర్ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ సింగపూర్‌లో జరిగిన ఏషియన్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ జూనియర్స్ విభాగంలో భారత్ తరుపున ప్రాతినిధ్యం వహించి ప్రథమస్థానం సాధించిన తాడేపల్లికి చెందిన డి.ధీరజ్ శ్రీకృష్ణ విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడుని కలిశారు. ఈ సందర్భంగా ధీరజ్ శ్రీకృష్ణను శాప్ చైర్మన్ అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

జగ్గయ్యపేట స్టేడియంలో స్విమ్మింగ్‌పూల్ అభివృద్ధి చేయాలి..

జగ్గయ్యపేటలోని క్రికెట్ స్టేడియంలో వాటర్ లీకేజీ సమస్యలను పరిష్కరించి స్విమ్మింగ్‌పూల్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడుకి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో చైర్మన్ రవినాయుడుని సోమవారం వారిరువురూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేటలోని స్టేడియంలో వాటర్ ట్యాంకుకు లీకేజీలు ఏర్పడి క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వాటర్ ట్యాంక్, స్విమ్మింగ్‌పూల్‌ల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని మున్సిపాలిటీ అధికారులను కోరగా స్టేడియం మున్సిపాలిటీ పరిధిలోకిరాదని వివరించారన్నారు. క్రికెట్ స్టేడియంలో వాటర్ ట్యాంక్ లీకేజీ సమస్యను, స్విమ్మింగ్‌పూల్ మరమ్మతులకు శాప్ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై శాప్ చైర్మన్ రవినాయుడు స్పందిస్తూ జగ్గయ్యపేటలోని స్విమ్మింగ్‌పూల్ అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసుకోవాలని, స్విమ్మింగ్‌పూల్ మరమ్మతులకు సంబంధించి శాప్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి అంచనాలను తయారుచేసి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పెట్టాలని ఎన్టీఆర్ జిల్లా డీస్డీఓను ఆదేశించారు. అలాగే జగ్గయ్యపేటలో క్రీడావసతుల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌ను శాప్ చైర్మన్ ఆకాంక్షించారు.







# అరకులో పారాగ్లైడింగ్ ట్రయల్ రన్ విజయవంతం



మన్యం (చైతన్యరథం): మన్యంలో ప్రకృతి పరవశిస్తోంది. అరకు అందాలు కనువిందు చేస్తున్నాయి. వెండిమబ్బులు గాల్లో తేలుతున్న అక్కడి ఆహ్లాదకర వాతావరణం, అందమైన దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. అరకు లోయతో పాటు లంబసింగి, వంజంగిలోని ఈ మేఘాల కొండలు మైమరిపిస్తున్నాయి. ఆకాశమే దిగివచ్చిందా అన్నట్లు ఈ అద్భుత దృశ్యాలు ఔరా అనిపిస్తున్నాయి. అరకులో ఉన్నామా... ఆకాశంలో విహరిస్తున్నామా అన్న అనుమానాలు కలిగిస్తున్నాయి. మన అరకువ్యాలీ ఇప్పుడు ఇంకా చాలా డెవలప్ అయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరకులో పారాగ్లైడింగ్ అకవకాశాన్ని కల్పించబోతోంది. ఇప్పటికే అందాల అరకులోయ అద్భుతసోయగాలతో పర్యాటకులను ఫిదా చేస్తోంది. ప్రకృతి వరప్రసాదం అరకువ్యాలీకి అదనపు హంగులు అద్దుతోంది ఆంధ్ర ప్రదేశ్ సర్కార్ అరకు లోయలో ఇక పారాగ్లైడింగ్ అందుబాటులోకి రాబోతోంది. ట్రయల్ రన్ సక్సెస్ అయింది. మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్ దగ్గర ట్రయల్ రన్ నిర్వహించారు కోచ్ విజయ్. హిమాచల్‌కు చెందిన పైలెట్లు పారాగ్లైడింగ్ చేశారు. నెలాఖరు నుంచి అందుబాటులో తెచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.అరకు ప్రాంతంలో గాలివాటాన్ని అంచనా వేసి.. వాతావరణ పరిస్థితులు ఎంత వరకూ అనుకులిస్తాయనే దానిపై ఓ అంచనాకు వచ్చాక ట్రయల్ రన్ చేశారు. ట్రయల్ రన్ సక్సెస్ కావడంపై కోచ్, పైలట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ పారాగ్లైడింగ్ ఎంతో అనుకూలంగా ఉందన్నారు. ఈ నెలాఖరులో నిర్వహించే అరకు ఉత్సవాల నాటికి పారా గ్లైడింగ్ అందుబాటులోకి తేనున్నారు. ఇందుకోసం అధికారులు అన్నిఏర్పాట్లు చేస్తున్నారు. థర్డ్ హాట్ ఎయిర్ బెలూన్ రైడ్లు, పారామోటర్ రైడింగ్ అడ్వెంచర్‌తో అరకు వ్యాలీ గత కొన్ని నెలలుగా పర్యాటకుల సాహస క్రీడలకు హబ్‌గా మారింది. ఇప్పుడు ఉత్సవాలకు పారాగ్లైడింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతోంది.

# విశాఖలో వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



విశాఖపట్నం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ప్రజాదర్బార్... ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఇప్పటివరకు వచ్చిన అర్జీలపై విభాగాల వారీగా చైర్పర్సన్ ఎం.వీ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ సమీక్షించారు. ప్రజాదర్బార్‌కి వచ్చిన అర్జీలు ఎంతవరకు పరిష్కారించబడ్డాయో తెలుసుకున్నారు. లోపు పిటిషనర్‌కు సమాధానం ఇచ్చేవిధంగా ఉద్యోగులు బాధ్యత వహించాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కి విశేష స్పందన లభించింది. గతంలో కంటే ఎక్కువగా అర్జీదారులు హాజరయ్యారని, సుమారు 21 మంది తమ అర్జీలను సమర్పించారని ప్రణవ్ గోపాల్ తెలిపారు. విభాగాల వారీగా చూస్తే ఇంజినీరింగ్ -1, ప్లానింగ్ -12, రెవెన్యూ -6, ఎస్టేట్ - 2 ఫిర్యాదు అందాయని, మిగిలినవి ఇతర విభాగాలకు చెందినవిగా ఉన్నాయన్నారు. వీటిని పరిశీలించి ఆయా విభాగ అధికారులతో మాట్లాడి వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ... అర్జీదారు పలుమార్లు సంస్థ చుట్టూ తిరగకుండా సమస్యకు పరిష్కారం చూపించాలని ఆదేశించారు. అనవసర కాలయాపన చేయకుండా సత్వర పరిష్కార మార్గం చూడాలన్నారు. ప్రజా దర్బార్‌కి వచ్చిన అర్జీల పరిష్కరించటంలో ఎట్టి పరిస్థితిల్లో అలసత్వం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ జాయింట్ కమిషనర్ కె రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ఎస్టేట్ అధికారి దయానిధి ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, ముఖ్య ప్రణాళికాధికారి శిల్ప, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, డివిజనల్ అటవీ అధికారి శివాని, ల్యాండ్ ఆక్విప్షేషన్ అధికారి వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతరం ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... సమస్యలు సాధ్యమైనంత వరకు పరిష్కరించాలని, అప్పుడే సంస్థపై ఉన్న నమ్మకం మరింతగా పెరుగుతుందన్నారు. నిర్దిష్ట కాల పరిమితి

# ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎనిమిది లక్షల ప్రభుత్వ భూములు స్వాహా




ఆముదాలవలస (చైతన్యరథం): రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో రీసర్వే పేరుతో ఎనిమిది లక్షల ప్రభుత్వ భూములను వైసీపీ నాయకులు కబ్జా చేసి, తమ పేరున నమోదు చేయించుకున్నారని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆరోపించారు. ఆదివారం యరగాం గ్రామంలో నిర్వహించిన రీసర్వే ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని వేంకటేశ్వరస్వామి, నీలకంఠేశ్వరస్వామి, కోదండరామ ఆలయాలకు చెందిన 11.75 ఎకరాల దేవదాయ భూముల నిర్వహణపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవదాయ భూములతో పాటు గ్రామాల్లో ఉన్న ప్రతి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామంలోని రెండు చెరువులను డీపట్టాల ద్వారా కొంతమందికి ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని, వెంటనే వాటిని సరిచేసి చెరువులను కాపాడాలని అధికారు లు ఆదేశించారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీసర్వేలో అనేక తప్పులు నమోదు కావడంతో కూటమి ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సదస్సుల్లో భూ సమస్యలపై నాలుగు లక్షల ఫిర్యాదులు అందాయన్నారు. వీటన్నింటినీ సరిచేసి ప్రభుత్వ భూములను కాపాడడానికి ప్రస్తుత ప్రభు త్వం రీసర్వే ప్రారంభించి యరగాం గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.మధుసూదన్, డీటీ జగదీష్, టీడీపీ నాయకులు శివ్వాల సూర్యనారాయణ, అంబళ్ల రాంబాబు, నూక కోటి, సర్వేయర్ సూర్యనారాయణ, రెవెన్యూ అధికారులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యత

●సాలూరులో ప్రజావేదికను నిర్వహించిన మంత్రి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం) : ప్రజా సమస్యలు పరిష్కరించటమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని స్త్రీ శిశు సంక్షేమం, గిరిజనశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. సోమవారం సాలూరులోని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన ఆమె ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సమస్యలు చెప్పుకొనే స్వాతంత్ర్యం వచ్చిందని, ప్రజా పరిష్కార వేదికకు అనూహ్య స్పందన లభించిందన్నారు. గత ప్రభుత్వంలో భూమి సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని, గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు సమస్యలు మాత్రమే మిగిలాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజాసమస్యలు పరిష్కారం దిశగా ప్రజావేదికల ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని, ప్రజావేదికలో ఎక్కువగా భూ సమస్యలు, ఇళ్ళ పట్టాలు, పెన్షన్, టిడ్కో గృహాలు, రహదారులు, త్రాగునీరు తదితర సమస్యలు అర్జీల రూపంలో వస్తున్నాయని అన్నారు. సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన కొందరి సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం కావడంతో అర్జీదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రజావేదికలో పరిష్కారం కాని సమస్యలు అధికారులతో మాట్లాడి ప్రాధాన్యతపరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి సంధ్యారాణి వెల్లడించారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా కూటమి ప్రభుత్వం



పాతపట్నం (చైతన్యరథం): ఆపదలో ఉన్న వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఈ విషయంలో సీఎం చంద్రబాబు ఎల్లవేళలా ముందుంటారని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెళియాపుట్టి మండలం గొప్పిలికి చెందిన సీపాన కేశవ ప్రమాదవశాత్తు మృతి చెందిన నేపథ్యంలో ఆ కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును బాధిత కుటుంబసభ్యులకు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన హోంమంత్రి

గోపాలపట్నం (చైతన్యరథం): గోపాలపట్నం పోలీస్ స్టేషనను హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి, రౌడీ షీటర్ల వివరాలు ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని పోలీసులకు సూచించారు. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను ఆదేశించారు. ఛార్జ్ షీటు విషయంలో అలస్యం చెయ్యొద్దు, ట్రాఫిక్, పార్కింగ్‌పై దృష్టి సారించాలి అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజల కష్టం విని, ఫిర్యాదుదారులకు ఇబ్బంది లేకుండా త్వరగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ఎఫ్ఐ ఆర్ కాపీలను వెంటనే అందజేయాలన్నారు. ప్రజలతో మాత్రం దురుసగా ప్రవర్తించకుండా ఫెండ్లీ పోలీసులుగా వ్యవహరించాలని చెప్పారు. వేపగుంట నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై, సింహాచలం ఆలయంలో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మహిళా కానిస్టేబుల్స్‌తో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# అరుకులో మళ్లీ పెరిగిన చలి తీవ్రత

మన్యం (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత మళ్లీ పెరిగింది. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోతున్నాయి. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో శనివారం అర్ధరాత్రి నుంచి రెండు రాష్ట్రాల్లో చలిగాలులు విజృంభించాయి. ముఖ్యంగా ఏపీలోని అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ఏజెన్సీ మొత్తం దట్టమైన పొగమంచు కప్పేసింది. ఉదయం 10 గంటల వరకు పొగమంచు దట్టంగా అలముకుని కనిపించింది. అయితే వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో మంచు పోయిన తరువాత కూడా చలి తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. అరకులోయలో 5.9 డిగ్రీల మేర అత్యల్పంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక చలితీవ్రత వల్ల మన్యంలోని స్థానికులు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## కైలాస భూమిని అతి త్వరలోనే అందుబాటులోకి తెస్తాం

● టీడీపీ ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడి



కొత్తపేట (చైతన్యరథం): కైలాస భూమిని అతి త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. కైలా భూమిలో జరుగుతున్న చివరి దశ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ... కైలాస భూమి పనులు దాదాపుగా పూర్తయ్యాయని కొద్ది రోజుల వ్యవధిలోనే దీనికి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. చనిపోయిన వారి అంత్యక్రియలు చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గ్రహించి నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ కైలాస భూమిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. దాతలు మరియు ప్రభుత్వ నిధులతో పూర్తి స్థాయిలో ఈ కైలాస భూమిని అభివృద్ధి చేస్తున్నట్లు సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంబూరిరెడ్డియ్య, కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, ముద్రగడ సుబ్బారావు, పాల్గొన్నారు.

## మోడల్ పోలీస్ స్టేషన్ ఆవిష్కరించిన పితాని



ఆచంట (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో రూ. 140 లక్షలతో నూతనంగా నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే పితాని సమక్షంలో ప్రారంభించారు. చక్కటి భవనం నిర్మించారని, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ, బాధితులకు జిల్లా పోలీసులు అండగా నిలవాలని కోరారు. శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, ఆరిమిల్లి రాధాకృష్ణ ఎమ్మెల్సీలు బొర్రా గోపీమూర్తి, ఇళ్ల వెంకటేశ్వరరావు, కౌరు శ్రీనివాస్, అడిసినల్ ఎస్పీలు మురళీ కృష్ణ, భీమా రావు, డీఎస్పీ శ్రీవేద అరవింద తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు ఉన్నది ప్రాణరక్షణ కోసమే

**స్వీయనియంత్రణ లేకుండా వాహనాలు నడపటం మంచిది కాదు : పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): రోడ్డు భద్రతా నియమాలు ఉన్నది మన ప్రాణ రక్షణ కోసమేననే వాస్తవాన్ని వాహనదారులు తెలుసుకోవాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సోమవారం ఆయన పట్టణంలోని సెంటర్లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలను విధిగా పాటించాలని, ముఖ్యంగా యువత ట్రాఫిక్ రూల్స్ ను నిర్లక్ష్యం చేయడం ఎంత మాత్రం మంచిది కాదని చెప్పారు. రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలు విస్మరించడం అంటే, కోరి ప్రాణాల మీదకు తెచ్చుకోవడమే అవుతుందని మాజీమంత్రి స్పష్టంచేశారు. రోడ్డు పైకి వచ్చి, క్షేమంగా ఇంటికి వెళ్లేవరకు ప్రతి ఒక్కరూ తమ కుటుంబాల గురించి ఆలోచించాలని ఆయన హితవు పలికారు. నిత్యం జరిగే ఎన్నో రోడ్డు ప్రమాదాలు చూస్తూకూడా, స్వీయనియంత్రణ లేకుండా వాహనాలు నడపటం ఎప్పటికీ, ఎవ్వరికీ మంచిది కాదన్నారు. మద్యం, ఇతర మత్తు పదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం ముమ్మాటికీ క్షమించరాని నేరమని ప్రత్తిపాటి చెప్పారు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మన జీవితంలో సక్రమంగా నెరవేర్చాల్సిన బాధ్యతలేనన్న విషయం మరువకూడదన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికే కూటమి ప్రభుత్వం ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేస్తోందని, ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను ఆదేశించిందని మాజీమంత్రి తెలిపారు. వాహనదారుల భద్రత, క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే, గత ప్రభుత్వం గాలికి వదిలేసిన రోడ్ల నిర్మాణం, మరమ్మతులను చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చేపట్టిందని మాజీమంత్రి తెలియచేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా, భద్రతా నిబంధనలు ప్రజలకు తెలియచేస్తూ ర్యాలీ నిర్వహించిన ఆటో, జీప్ డ్రైవర్లను పుల్లారావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కేవీఎల్.రావు, సిబ్బంది, మరియు పార్టీ నాయకులు నెల్లూరి సదా శివరావు, పఠాన్ సమద్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం : గోరంట్ల బుచ్చయ్యచౌదరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మురమండ గ్రామంలో ఏఎంజీనగర్ నందు స్థానికులు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యను రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎం.పీ.పీ వెలుగుబంటి ప్రసాద్తో కలిసి సంబంధిత ఏరియా అంతా పర్యటించి సమస్యను స్వయంగా పరిశీలించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మురమండ గ్రామాన్ని దత్తత గ్రామంగా చేసుకొని, అనేక రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి మురమండ యొక్క రూపురేఖలు మార్చానని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటిపడిపోయిందని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో కూడా చొరవ చూపించలేక పోయిందని, దోచుకోవడం దాచుకోవడంలా గత ప్రభుత్వ పాలన సాగిందని ఎద్దేవా చేశారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ఈరోజు పరిపాలన సాగిస్తుందని, ఒకపక్క పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, అభివృద్ధిని కూడా చేస్తున్నామని తెలిపారు. ఏఎంజీ నగర్లో మురుగునీటి సమస్య ఉన్న మాట వాస్తవమేనని తాత్కాలికంగా నీరు బయటికి పోయే విధంగా 24 గంటల్లో చర్యలు తీసుకుంటానని, అదేవిధంగా మురుగునీరు బయటికి పోయే విధంగా నూతన డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని, ఏప్రిల్ నాటికి శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తానని దానికి అనుగుణంగా అధికారులు అంచనాలు వెంటనే సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, ప్రత్తిపాటి రామారావు చౌదరి, అన్నందేవుల చంటి, వట్టికూటి దత్తుడు, దేవళ్ళ రాంబాబు, పారంశెట్టి రాంజీ, పి.ఆర్ డి.ఈ రవి, ఎంపీడీవో రమేష్, ఎమ్మార్వో పోసియ్య, ముమ్మిడి దేవీ నాగేశ్వరరావు, షేక్ మీరా, పిల్ల వెంకట్రావు, పాతూరి రాజేష్, మర్రెడ్డి రమేష్, చాట్రాది చౌదరి, మిద్దె గోపి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలి



ఎన్టీఆర్ వీరాభిమాని.. ఆయన వర్ధంతి సందర్భంగా ఓ చిత్రకారుడు వినూత్నంగా నివాళి అర్పించారు. తెలుగు దేశానికి ఎంతో సేవ చేసిన 'ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి..' అనే మూడు పదాలనే తెల్ల పేపర్ పై రాస్తూ.. ఆ రాతలనే చిత్రంగా గీశాడు. అలా ఎన్టీఆర్ చిత్రాన్ని అక్షరాలతో నింపేశాడు. చూసేందుకు విచిత్రంగా ఉన్న ఈ పోట్రెయిట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది.. స్వర్గీయ ఎన్టీఆర్కు భారత రత్న అవార్డు ఇవ్వాలనే నినాదంతో ఎన్టీఆర్ వీరాభిమాని, ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ గీసిన చిత్రం అందరినీ ఆకట్టుకుంటుంది. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని కోటేష్ మూడుగంటల పాటు శ్రమించి 'ఎన్టీఆర్కు భారత రత్న ఇవ్వాలి'.. అనే అక్షరాలతో ఎన్టీఆర్ చిత్రం గీశారు. ఎత్రీ డ్రాయింగ్ షీట్ పై మైక్ పెన్ తో ఎన్టీఆర్ చిత్రం ఎంతో అద్భుతంగా గీశారు. ఈ చిత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎన్టీఆర్ పై అభిమానంతో ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలి అనే నినాదంతో గీసిన ఈ చిత్రం అందరిని ఆకట్టకుంటుంది. ఈ సందర్భంగా చిత్రకారుడు కోటేష్ మాట్లాడుతూ.. నేను ఎన్టీఆర్ వీరాభిమానని అన్నారు.ఎన్టీఆర్ విశ్వ విఖ్యాత నట సార్వ భౌముడు అని అనేక పౌరణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలెన్నో పోషించి అందరిని మెప్పించారన్నారు. అంతే కాకుండా రాముడు, కృష్ణుడు లాంటి పౌరణిక పాత్రలతో తెలుగు వారి హృదయాల్లో శాశ్వతంగా, ఆరాధ్య దేవునిగా నిలిచిపోయారని కొనియాడారు. అంతే కాకుండా ఎన్టీఆర్ దేశంలోనే గర్వించ దగ్గ నటులు ఒకరని,దర్శకులు,నిర్మాతగా,సంపాదకులు, స్క్రీన్ రైటర్ గా అయన చూపిన ప్రతిభ గుర్తించదగినదన్నారు.

## బీసీ మంత్రులకు అభినందన సత్కార కార్యక్రమం




గుంటూరు (చైతన్యరథం) : తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచిందని, టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు వ్యాఖ్యానించారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో బీసీ మంత్రివర్యుల అభినందన సత్కార కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ... బీసీల బాంధవుడు చంద్రబాబు అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 5 నెలల్లోనే కార్పొరేషన్ పదవులకు ఛైర్మన్లను నియమించడమే కాకుండా బీసీ కార్పొరేషన్కి నిధులు కూడా కేటాయించి చంద్రబాబునాయుడు బీసీల మనిషి అని నిరూపించుకున్నారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యధిక మంత్రి పదవులు బీసీలకు కట్టబెట్టి బీసీల అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం కీలక మంత్రి పదవులు, ఛైర్మన్ పదవులలో బీసీలను నియమించిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా బీసీలకు ఇన్ని పదవులు ఇవ్వలేదని, బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి కృషి చేసింది. బీసీ మంత్రివర్యులు తమకు కేటాయించిన శాఖలపరంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ ఆయా శాఖలను ఇంకా ముందుకు తీసుకెళ్తున్న విధానాన్ని అభినందిస్తూ వారిని సత్కరించాలని నిర్ణయించడమైందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళామాధవి తదితరుల ఆధ్వర్యంలో బీసీ మంత్రివర్యులు అభినందన సత్కార కార్యక్రమం ఈనెల 27వ తేదిన ఉదయం 10 గంటలకు, వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని తెలిపారు. కావున తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ బీసీ నాయకులు, కార్యకర్తలు, బీసీ కులసంఘాల నాయకులు అందరు పాల్గొని బీసీ మంత్రి అభినందన సత్కార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, కార్యక్రమ నిర్వహణ కమిటీ కన్వీనర్ బండపల్లి శ్రీనివాసరావు, గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిశీలకులు గంజం రాఘవేంద్ర, రాష్ట్ర బీసీ విభాగం ప్రధానకార్యదర్శి మల్లె ఈశ్వరరావు, రాష్ట్ర బీసీ విభాగం అధికారప్రతినిధి ఉప్పుటూరి పేరయ్య, ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ డైరెక్టర్లు గుర్రపుశాల రామకృష్ణ, రాచకొండ నాగేశ్వరరావు, రాష్ట్ర బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## సర్వతోముఖాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం : గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నదని, దీనికి ఎన్డీయే కూటమి నేతలు ఎనలేని కృషి చేస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. సోమవారం 25వ డివిజన్ విఐపి రోడ్‌లోని కమ్యూనిటీ హాల్, 39వ డివిజన్ పలకలూరు రోడ్డు కృష్ణబాబు కాలనీ నందు మొత్తం రూ.2 కోట్ల 2 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. అనంతరం పనులు ఎన్ని రోజుల్లో పూర్తి చేసి, ప్రజలకి అందుబాటులోకి తీసుకొస్తారని అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. డివిజన్లలో అసంపూర్తిగా నిలిచిన పనులు ఉన్నాయా? ఎక్కడెక్కడ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం అవసరం అవుతుందో గుర్తించి, తనదృష్టికి తీసుకొనివచ్చి, అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇప్పటికే చాలా వరకు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. తన దృష్టి మొత్తం నియోజకవర్గ అభివృద్ధి మీదనే పెట్టానని, తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించటమే తన లక్ష్యమని తెలిపారు. అనంతరం జోసెఫ్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ స్కూల్‌ను సందర్శించారు, కనీస సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, వీటన్నిటిని విద్యాశాఖ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు.

**పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు దావోస్ పర్యటన**

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రధానమంత్రి మోదీ సహకారంతో అభివృద్ధిని పరుగులు పెడుతున్నాయని అన్నారు. ఇప్పటికే విశాఖ ఉక్కుకు ఊపిరి పోసే విధంగా కేంద్రం నుండి 11,440 కోట్లు ప్రకటించటం హర్షణీయమని, అందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కృషి ఎంతో ఉందన్నారు. పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు, నారా లోకేష్ దావోస్ పర్యటనకు వెళ్ళారని, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొని వస్తారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాలం వెంకటేశ్వర్లు, సింగంసెట్టి వీరయ్య, కసుకుర్తి హనుమంతరావు, ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పున ఎటుచూసినా అభివృద్ధి

**●రూ.170 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గంలో ప్రతిరోజూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని చెప్పడానికి గర్వంగా ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. సోమవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 6వ డివిజన్ గుంటూరువారితోటలో రూ.1.70 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. ప్రధానంగా పేదలు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నలుమూలలా లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతోపాటు సమగ్రాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. విశాఖలో స్టీల్ ప్లాంట్‌కు సహకారం, కర్నూలులో ఐటీ పార్కుల ఏర్పాటు, అనంతపురంలో వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు వంటివి పరుగులు పెడుతున్నాయని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన సందర్భంగా వేల మంది ప్రజలకు ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారని, పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. విజనరీ ఉన్న నేత రాష్ట్రానికి సీఎంగా ఉంటే పెట్టుబడులు ఎలా వస్తాయో ప్రత్యక్షంగా చూస్తున్నామని చెప్పారు. ఇదే విధంగా స్థానిక సంస్థల్లోనూ ప్రగతి వెల్లివిరుస్తోందని, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వెల్లడించారు. గుంటూరు తూర్పులో ప్రతి గడపలోనూ సంతోషాలు చూడటమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. చిత్తశుద్ధితో పనులు చేపడితే ప్రజల నుంచి కూడా సహకారం అందుతుందని, దీనికి నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలే నిదర్శనమని చెప్పారు.

## అపన్నులకు కొంగుబంగారంగా సీఎం సహాయనిధి

● లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్‌ని ఆపన్నుల పాలిట కొంగుబంగారంగా మార్చారని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అడిగిందే తడవుగా అవసరంలో ప్రతిఒక్కరికీ పారదర్శకంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందుతూ ఉండడమే అందుకు నిదర్శనమన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఇద్దరికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను ఆయన అందజేశారు. బొల్లాపల్లి మండలం మేళ్లవాగుకు చెందిన జొన్నలగడ్డ పేరమ్మకు రూ. 85వేలు, ఈపూరు మండలం వనికుంట వాసి బచ్చనబోయిన వెంకటేశ్వర్లుకు రూ.50వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలు జీవీ ఆంజనేయులు, సీఎం నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకొని, ఆపత్కాలంలో వారికి అండగా నిలుస్తోందన్నారు. కొత్త సంవత్సరం తొలి రోజు 1,600 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 24 కోట్లు విడుదల చేసే ఫైల్‌పై గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొదటి సంతకం చేశారని, 6 నెలల్లోనే డిసెంబర్ 31 వరకు 7, 523 మందికి రూ. 100కోట్ల మేరకు సాయం చేశారని గుర్తు చేశారు.

## ఆట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు చేపడతాం

**●మంగళగిరి టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్న టీడీపీ శ్రేణులు**

**●నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మెగా రక్తదాన శిబిరాలు**




మంగళగిరి (చైతన్యరథం): ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని ఈ నెల 23వ తేదీన మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో 23వ తేదీన మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రక్తదాన శిబిరాలలో బ్లడ్ సేకరిస్తారు. మంగళగిరి పట్టణం, రూరల్ కలిపి మంగళగిరి పట్టణంలోని మయూరి టెక్ పార్క్ ఎదురుగా మీయామీ కేఫ్ పక్కన ఉన్న గ్రౌండ్‌లో మెగా రక్తదాన శిబిరం జరుగుతుంది. తాడేపల్లి మండలంకు సంబంధించి కుంచనపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం జరుగుతుంది. తాడేపల్లి టౌన్‌కు సంబంధించి తాడేపల్లి పట్టణ టీడీపీ కార్యాలయంలో జరుగును. దుగ్గిరాల మండలంకు సంబంధించి మండల టీడీపీ కార్యాలయంలో జరుగును. సేకరించిన అన్ని బ్లడ్ యూనిట్‌లను ఎన్టీఆర్ ట్రస్ట్‌కు అందజేయనున్నారు. 23వ తేదీన అన్ని మండలాల్లో జరిగే రక్తదాన శిబిరాలను విజయవంతం చేయాలని ఆయా మండల పార్టీ అధ్యక్షులు కోరారు. అదే రోజు సాయంత్రం 6 గంటల నుంచి మయూరి టెక్ పార్క్ ఎదురుగా మీయామీ కేఫ్ పక్కన ఉన్న గ్రౌండ్‌లో పెద్ద ఎత్తున లైవ్ మ్యూజిక్ షో జరుగును. ఈ నెల 12వ తేదీ నుంచి నవులూరు అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ సిజన్-3 పోటీలకు సంబంధించి 23వ తేదీన ఉదయం 9 గంటలకు తృతీయ స్థానానికి పోటీ జరుగుతుంది. మధ్యాహ్నం 12.30 గంటలకు ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు టీడీపీ నాయకులు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు.

## నైపుణ్యాల ద్వారానే ఉద్యోగ అవకాశాలు

**●మల్లవల్లి ఇండస్ట్రీయల్ కారిడార్‌లో 400 పరిశ్రమలు**

**●ఫిబ్రవరిలో అశోక్‌లేలాండ్ బాడీ బిల్డింగ్ యూనిట్ ప్రారంభించే అవకాశం : యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో నైపుణ్య శిక్షణ పొందుతున్న యువతీ యువకులతో ఏర్పాటు చేసిన ముఖా ముఖిలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో కలసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... మహనీయులు జన్మించిన గడ్డ కృష్ణాజిల్లా అని అలాంటి జిల్లా ఏడు నియోజకవర్గాలకు పరిమితం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాలను కృష్ణాజిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయకపోతే జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరుకానని చెప్పారు. మల్లవల్లి పారిశ్రామికవాడకు 420 పరిశ్రమలు వస్తున్నట్లు ఆయన తెలిపారు. మల్లవల్లి ఇండస్ట్రీయల్ కారిడార్ లో పరిశ్రమల స్థాపన కోసం 183 కంపెనీలు స్థలాలు కేటాయించాలని %ఆ××జ% అధికారులకు దరఖాస్తు చేసినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో ఒక్క గన్నవరం నియోజకవర్గం నుంచే యువతకు 50 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో 15 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని లేని పక్షంలో రాజకీయాలలో కొనసాగనని చెప్పానని అందుకు తగ్గట్టుగానే ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉద్యోగ మేళా నిర్వహించి పలువురికి హెచ్సీఎల్ లాంటి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించామని... ఈనెల 28వ తేదీన అమర్ రాజా కంపెనీ వారితో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో మల్లవల్లిలో పరిశ్రమలు స్థాపించి వెనక్కి వెళ్లిపోయిన సంస్థలను తిరిగి తీసుకువస్తున్నామని యార్లగడ్డ పేర్కొన్నారు. అశోక్‌లేలాండ్ సంస్థ ఇప్పటికే బాడీ బిల్డింగ్ యూనిట్‌ని ప్రారంభించనుందని, ఫిబ్రవరిలో అది ప్రారంభం అయ్యే అవకాశం ఉందని చెప్పారు. తమిళనాడు రాష్ట్రంలోని హొసూరు పారిశ్రామికవాడ తరహాలో మల్లవల్లి పారిశ్రామికవాడ కూడా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించాలన్నదే తన ఆకాంక్ష అని త్వరలోనే మల్లవల్లి పరిశ్రమలతో కళకళలాడేలా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటున్నానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెల్లడించారు.



# ఆ సంఘటన దురదృష్టకరం

## టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి

## తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు పరిహారం పంపిణీ

*అమరావతి, (చైతన్యరథం) :* వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతిలో తొక్కిసలాటలో జరిగిన ఘటన దురదృష్టకరమని టీటీడీ బోర్డు మెంబర్, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి అన్నారు. ఆ ఘటనపై తాము చాలా బాధపడుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలను నేరుగా కలవడానికి వచ్చామని ఆమె చెప్పారు. తొక్కిసలాటలో చనిపోయిన ఆరు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున నష్ట పరిహారం అందజేశామన్నారు. ఆ సంఘటనలో గాయపడిన 51 మంది కుటుంబాలను కూడా పరామర్శించి చెక్కులను అందజేశామన్నారు. సోమవారం హైదరాబాద్ నిజాంపేట్‌లోని బండారి లేఔట్‌లో ఉన్న సావిత్రికి, సాంబశివారెడ్డికి రూ. 2 లక్షల చొప్పున చెక్కులు అందజేశామన్నారు. ఇటువంటి పొరపాటు భవిష్యత్తులో జరగకుండా చూసుకుంటామన్నారు. అన్ని విధాల జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆమె వెంట టీటీడీ బోర్డు మరోమెంబర్ నన్నూరి నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.





# ఘనంగా ముగిసిన పక్షుల పండుగ

## అధికారులకు ఎమ్మెల్యే అభినందనలు

సూళ్లూరుపేట, (చైతన్యరథం): సూళ్లూరుపేట నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఎటువంటి అవరోధాలు లేకుండా సహాయ సహకారాలు అందించిన ప్రభుత్వ శాఖ అధికారులకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేరు పేరునా అభినందనలు తెలియజేశారు. ఆమె సోమవారం పక్షుల కేంద్రంలో పలువురి పర్యాటకులను పండుగ ఏర్పాట్ల గురించి కొన్ని విషయాలను చర్చించారు. నేలపట్టు పక్షుల కేంద్రంలో పర్యాటకులకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో అహర్నిశలు పనిచేసిన అధికారులను అభినందించారు. పక్షుల కేంద్రం ఫెస్టివల్ కన్వీనర్ సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి శాఖ అధికారులు సమన్వయంతో పని చేయించి, ఫెస్టివల్ విజయవంతానికి సహకరించారన్నారు. మండల తాసిల్దార్ శైల కుమారి, ఎంపీడీవో గోవర్ధన్, వైద్య అధికారి చైతన్య, ఎస్ఐ అజయ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వైల్డ్ లైఫ్ సిబ్బంది, సమన్వయంతో చిత్తశుద్ధితో పనిచేశారని ఎమ్మెల్యే ప్రశంసించారు.

## టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం

దగదర్తి, (చైతన్యరథం) : గ్రామ ఎన్టీఆర్ కాలనీ వాస్తవ్యులు సర్దార్ భార్య సమీరా అనారోగ్య కారణంగా నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు సోమవారం హాస్పిటల్‌కి వెళ్లి వారిని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

## సానుకూలంగా సాగుతున్న అధినేతల పర్యటన

# దావోస్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విజయ దరహాసం



*దర్శి, చైతన్యరథం):* యువతకు ఉద్యోగాలు, భారీ పెట్టుబడుల లక్ష్యంగా దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన విజయవంతంగా సాగడం రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకమని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్ర రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా జరుగుతున్న దావోస్ పర్యటనపై ఆమె స్పందిస్తూ ఏపీలో ఫార్మా రంగంలో స్విస్ పెట్టుబడులను అందించాలని, స్విస్ అంబాసిడర్ మృదుల్ కుమార్‌తో సీఎం చంద్రబాబు లోకేష్ బృందం భేటీ విజయవంతంగా ముగియడం ఎంతో సానుకూల పరిణామమన్నారు. అదేవిధంగా మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్అండ్‌డి కేంద్రాలు ఏర్పాటుకు కూడా సహకరించాలని కోరారు. ఏపీలో వరల్డ్ క్లాసు పిజిఏ గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు స్టాఫ్ క్రాఫ్ట్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ సమావేశమై అందుకు సంబంధించి 15 రోజుల్లో అనుమతులు కూడా మంజూరు చేస్తామని చెప్పారన్నారు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రంగా రూపుదిద్దుకునేందుకు అవసరమైన అన్నీ అవకాశాలు వినియోగించుకునేందుకు మన అధినేతల పర్యటన సాగుతుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ పర్యటన ద్వారా ఆంధ్ర రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు, మరిన్ని పెట్టుబడులతో యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్న లక్ష్యంతో మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు, లోకేష్ దావోస్ పర్యటన సానుకూలంగా సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల్లో సంక్షోభం నుండి అభివృద్ధి వైపు అడుగులు తీస్తూ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తూ పరిశ్రమల స్థాపనకు బాటలు వేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తూ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి మార్గం సుగమమవుతోందన్నారు.

# త్వరలో మాంసం పరిశ్రమ

## గొర్రెల మండీ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, (చైతన్యరథం): కనిగిరి పట్టణంలో సోమవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గొర్రెల మండిని ప్రారంభించారు. ప్రకాశం జిల్లాలో 20 లక్షల గొర్రెల సంతతి ఉంటే అందులో ఒక్క కనిగిరి నియోజకవర్గంలోనే ఐదు లక్షల గొర్రెలు, మేకల సంతతి ఉందంటున్నారు. గొర్రెల పెంపకం దారులకు లబ్ధి చేకూర్చేందుకు కనిగిరిలో గొర్రెల మండిని ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర శాసనసభ్యునిగా గొర్రెల మండిని నిర్మిస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా నాయకులు దానిని నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఈ ప్రాంత గొర్రెల పెంపకం దారుల ఇబ్బందులను



దృష్టిలో ఉంచుకొని గొర్రెల మండిని ప్రారంభించామని, త్వరలో మాంసం ఫ్యాక్టరీని కనిగిరిలో నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పాడి రైతుల మేలు కోసం పశువైద్య శిబిరాలు

## - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, (చైతన్యరథం) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత పశువైద్య శిబిరాల కార్యక్రమం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో జరిగింది ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొజ్జల మాట్లాడుతూ పాడి రైతులు అభివృద్ధి కోసం ప్రతినిత్యం ఆలోచించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పశువుల ఆరోగ్యంగా ఉంటేనే పాడి రైతులకు మేలు జరుగుతుందని ఆలోచన చేసి ప్రతి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని నిర్ణంచారన్నారు. ఈ వైద్య శిబిరాలలో ప్రతి ఒక్క పాడి రైతులు వారి పశువుల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవాలన్నారు.

# కార్యకర్తల బాగోగులు చూడండి

నెల్లూరు, (చైతన్యరథం): రూరల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలతో సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జిలందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలోని కార్యకర్తల కష్టనష్టాలపై క్లస్టర్ ఇంచార్జిలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయా డివిజన్లలో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున టీడీపీ సభ్యత్వాలు చేయించడంలో క్లస్టర్ ఇంచార్జ్ లతోపాటు పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేశారని వారి పనితీరును అభినందించారు. స్థానికంగా ఉన్న సమస్యలను తెలియజేసి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా అభివృద్ధికి మరింత దోహదపడాలన్నారు.



నగరంలో దోమల బెడద అధికంగా ఉందని దీనిపై స్థానిక అధికారులతో సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు అనంతరం దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల్లో క్లస్టర్ ఇంచార్జిలు అధికారులతో కలిసి పనిచేయాలని సూచించారు. సమావేశంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికూడా పాల్గొన్నారు.

# అమెరికాలో అట్టహాసంగా అన్నగారి వర్ధంతి

## పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెలే కాకర్ల

అమరావతి (చైతన్యరథం): అమెరికాలో ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి,



ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగువారి ఆత్మగౌంవాన్ని ప్రపంచ చిత్రపటం మీద నిలబెట్టిన మహనీయుడికి నివాళు లర్పించడం తమ అదృష్టమని ఎమ్మెల్యే నివాళులు అర్పించారు.

# మాజీ సైనికులకు మేలు చేసిన టీడీపీ ఎమ్మెల్యే

## సమస్య తెలుసుకుని ఆర్మీ క్యాంటీన్ వద్ద రోడ్డు నిర్మాణం

గిద్దలూరు, *(చైతన్యరథం) :* పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని మాజీ సైనికులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గిద్దలూరు పట్టణంలోని నంద్యాల హైవేలోని మాజీ సైనికుల క్యాంటీన్ వద్ద సరైన రోడ్డు వసతి లేక, గుంతల రోడ్డుతో వారు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వెంటనే స్పందించి గుంతల రోడ్డు పై మట్టిరోడ్డు వేసి వారి సమస్యను పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు మాట్లాడుతూ దేశ సైనికుల పట్ల ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఎంతో అభిమానంతో ఉన్నారని, తమకు సమస్య ఉందని తెలియగానే స్పందించి ఆర్మీ క్యాంటీన్ వద్ద రోడ్డు వేయించారని, ఆయనకు గిద్దలూరు మాజీ సైనికుల తరుపున కృతజ్ఞతలు తెలియచేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల అధ్యక్షులు కెప్టెన్ అంకన్న, కెప్టెన్, కోటారెడ్డి, నరేంద్ర ప్రసాద్, లక్ష్మి రంగయ్య, సతీష్, దేవసహాయం, అంకన్న, శ్యాంసన్, వెంకటేశ్వర్లు, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, మాజీ సైనికులు పాల్గొన్నారు.



# తక్షణమే ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### ◆అధికారులకు మంత్రి సవిత ఆదేశం

### ◆సోమందేపల్లిలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి

పెనుకొండ (చైతన్యరథం): తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమందేపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు ప్రజలు, నాయకుల నుంచి పలురకాల అర్జీలను మంత్రి స్వీకరించారు. అక్కడికక్కడే పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలన దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా సమస్యలను సకాలంలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెవెన్యూ సదస్సులు, పల్లె పండుగలు, పొలం పిలుస్తోంది అంటూ అధికారులు ప్రజల వద్దకే పరిపాలనను తీసుకోళ్తున్నారని అన్నారు. సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో పని చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నార. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఆరు నెలల్లోనే సిసి రోడ్లు డ్రైనేజీలు గోకులం షెడ్లుతో పాటు మరెన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఉచిత



గ్యాస్ సిలిండర్ ఇచ్చాం.. ఇచ్చిన మాట ప్రకారం 4 వేలకు పెన్షన్లు పెంచామన్నారు. అన్న క్యాంటీన్లు తెరిచామని, త్వరలోనే తల్లికి వందనం, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా , కొత్త రేషన్ కార్డులతో పాటు ,కొత్త పెన్షన్లు, ఎన్టీఆర్ హౌసింగ్ పిల్లను మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను నీటితో నింపుతామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనందరావు, డిఎస్‌పి వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

### సుందరీకరణ పనులు పరిశీలించిన మంత్రి సవిత

పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం ఎర్రమంచి గ్రామ వద్ద కియా కంపెనీ ఎదురుగా సెల్ఫీ స్పాట్ వద్ద సుందరీకరణ పనులు మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టితో కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమ వచ్చిందన్నారు. దీనివల్ల వేలాది మందికి ఉద్యోగ ఉపాధి కలిగిందని తెలిపారు. గొల్లపల్లి రిజర్వాయర్ రావడంతో వేలాది ఎకరాలకు సాగునీరు తాగునీరు సమస్య తీరిందని మంత్రి సవితమ్మ తెలిపారు. జాతీయ రహదారి కావడంతో ఇటువైపు వెళుతున్న ప్రయాణికులు కియా కంపెనీ వద్ద సెల్ఫీ తీసుకుంటున్నారని, అందువల్ల మరింత సుందరీకరణ చేయాలని ఉద్దేశంతోనే పనులు ప్రారంభించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బాధితురాలికి మంత్రి సవిత పరామర్శ

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం మునిమడుగు గ్రామంలో ఇటీవల ఓ కుటుంబానికి చెందిన వారు వెంకటలక్ష్మి అనే మహిళపై వ్యక్తిగత కారణాలతో మహిళ జుట్టు కత్తిరించారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సవిత సోమవారం ఆ బాధిత మహిళను పరామర్శించి మాట్లాడారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటామని మంత్రి సవిత బాధితురాలికి భరోసా ఇచ్చారు. నిందితులను వదిలే సమస్య లేదని తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 27 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరిక

పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో వైఎస్ఆర్‌సీపీకి చెందిన మాజీ మండల కన్వీనర్ మలసముద్రం పంచాయతీకి చెందిన లక్ష్మీ నరసప్పతో పాటు 27 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ మంత్రి సవిత కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేగంగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి, ఆస్తి పన్నులు వసూళ్లు చేపట్టండి

### ◆అధికారులకు ఎమ్మెల్యే సింధూరరెడ్డి ఆదేశం

### ◆రూ.5 కోట్ల నిధులు వెనక్కి వెళ్లడంతో మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

### ◆పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధిపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



పుట్టపర్తి (చైతన్యరథం): పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన ఆదాయ వనరులపై దృష్టి పెట్టాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డితో కలిసి మునిసిపాలిటీ అభివృద్ధిపై సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి మున్సిపాలిటీలో సుమారు 10 కోట్లకు పైగా ఆస్తి , ఇంటి, నీటి పన్నులు బకాయిలు ఉన్నప్పటికీ అధికారులు కార్యాలయంలో కూర్చొంటే ఎలా వసూళ్లు అవుతాయని ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో మనం జీతం తీసుకొని ప్రజల కోసం పని చేయకపోతే సమాజం ఊరుకోదని హెచ్చరించారు. ఇకపై మున్సిపల్ అధికారులు ప్రభుత్వానికి ప్రజల నుంచి రావాల్సిన అన్ని పన్నుల వసూళ్లపై దృష్టి సాధించి పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కేంద్రం నుంచి వచ్చిన రూ.10 కోట్లు స్వచ్ఛ భారత్ నిధులు ఖర్చు చేయకపోవడంతో వాటిని అప్పటి ప్రభుత్వం ఇతర వాటికి ఖర్చు పెట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో తిరిగి రూ.5 కోట్లు సకాలంలో ఖర్చు చేయకపోవడంతో పాటు మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వల్ల అవి వెనక్కి వెళ్లడంతో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నుంచి రూ.5 కోట్లు ఆదాయం రావాల్సి ఉందని ఎందుకు వాటిపై అధికారులు దృష్టిసారించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం అధికారులకు పాలనపై ఏమాత్రం పట్టు లేకపోతే అభివృద్ధి ఎలా జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. శిల్పారామం కాలనీలో 40 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అంతే కాకుండా పుట్టపర్తి పడమర గేట్ వద్ద గుంతలమయం అయిన రోడ్డును రూ.40 లక్షల పుడా నిధులతో నిర్మించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పట్టణంలో డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్య రాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, సంబంధిత అధికారులకు సూచించారు. సత్యమ్మ గుడి వద్ద వర్షపు నీళ్లు నిల్వ లేకుండా చూడాలని కోరారు. పుట్టపర్తిలో అనధికార కట్టడాలు, లే ఔట్స్ యజమానులకు నోటీసులు జారీ చేసి అధికారికంగా వాటిని క్రమబద్ధీకరణ చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అధికార యంత్రాంగానికి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, మున్సిపల్ డీఈ నరసింహ మూర్తి, పుడా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే భవిష్యత్‌కు బంగారు బాట

### ◆విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఉద్బోధ

పుట్టపర్తి (చైతన్యరథం): విద్యతోనే భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు. బుక్కపట్నంలో ని బీసీ సంక్షేమ బాలికల వసతిగృహాన్ని, పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , రాష్ట్ర బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం విద్య కోసం రూ.29 వేల కోట్లకు పైగా కేటాయించి విద్యార్థుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పెద్దపీట వేసారని తెలిపారు. అందుకు చంద్రబాబు, నారా లోకేష్‌కు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుక్కపట్నంలో మహాత్మ జ్యోతిబా పూలే బిసి సంక్షేమ బాలికల వసతి పాఠశాలకు ప్రభుత్వం నుంచి తగినంత నిధులు తీసుకొచ్చి వాటిని అతి త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి నూతన గురుకుల పాఠశాలను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని కోరారు.

### విద్యతోనే మనిషికి గుర్తింపు: మాజీ మంత్రి పల్లె

విద్యతోనే మనిషికి తగిన గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య, సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో గత ప్రభుత్వంలో విద్యార్థుల పెండింగ్ సంక్షేమ బకాయిలు పూర్తిగా చెల్లించేలా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి విరాళంగా అందించిన 50 వేల రూపాయల విలువచేసే ఫ్యాన్లు ,ప్రజెక్టర్ , ఇన్వర్టర్ పరికరాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి చేతుల మీదుగా మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఎమ్మెల్యేని, మాజీ మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ పీసి గంగన్న , బెస్త చలపతి, సామకోటి ఆదినారాయణ జయప్రకాష్ , బేకరీ నాయుడు, అంబులెన్స్ రమేష్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ సన్మార్గంలో నడవాలి

### ◆ఇదే అల్లా ఇచ్చిన సందేశం: పరిటాల శ్రీరామ్

ధర్మవరం (చైతన్యరథం): ప్రతిఒక్కరూ సన్మార్గంలో నడుస్తూ సంతోషంగా జీవించాలన్నదే అల్లా ఇచ్చిన సందేశమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. తాడిమర్రి మండల కేంద్రంలో జరిగిన ముస్లింల ఇస్తెమా





కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలువురు మతపెద్దలు ప్రార్ధనలు చేయడంతోపాటు అల్లాబోధనలు వివరించారు. ధర్మవరం, కదిరి, పుట్టపర్తి ప్రాంతాల నుంచి వేలాది మంది ముస్లింలు తరలివచ్చారు. ముందుగా శ్రీరాం ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం అక్కడ మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ముస్లింలకు సంబంధించిన ఇంత పెద్ద కార్యక్రమం జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ మత పెద్దలు ఇచ్చిన సందేశాన్ని ప్రతిఒక్కరూ వినడమే కాకుండా పాటించాలన్నారు. మనిషి స్వార్థం, ఈర్ష, ద్వేశాలతో ఉండకూడదని.. ప్రతి ఒక్కరితో మంచిగా మెలుగుతూ, పలువురుకి సాయం చేయాలని.. మత పెద్దలు కూడా ఇదే సందేశాన్నిస్తున్నారని శ్రీరామ్ అన్నారు.

ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసు..

# సంజయ్ రాయ్‌కు జీవిత ఖైదు

కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు శిక్ష ఖరారైంది. కోల్‌కతాలోని సియాల్దా కోర్టు అతడికి జీవితఖైదు విధించింది. అలాగే బాధిత కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం చెల్లించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఘటన అరుదైన కేసు కేటగిరీలోకి రాదని వ్యాఖ్యానించింది. మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని తెలిపింది. ఈ శిక్ష ఖరారు చేయడానికి ముందు న్యాయమూర్తి ఇరు పక్షాల వాదనలు విన్నారు. తనను ఈ కేసులో తప్పుగా ఇరికించారని సంజయ్ రాయ్ తన వాదన వినిపించగా.. ఇది అరుదైన కేసని, అతడికి మరణ శిక్ష విధించాలని సీబీఐ తరపు న్యాయవాది వాదించారు. శనివారం న్యాయస్థానం సంజయ్ రాయ్‌ని దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించి, విచారించింది. దీనిలో భాగంగా ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్‌ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారుచేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌ను ఫైల్ చేయకపోవడంతో ఈ బెయిల్ లభించింది. ఇక సంజయ్ రాయ్‌కు శిక్ష ఖరారు నేపథ్యంలో కోర్టు వద్ద పోలీసులు భారీగా భద్రత ఏర్పాటు చేశారు.



### తీర్పుపై సీఎం మమతా బెనర్జీ అసంతృప్తి

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో సంజయ్ రాయ్‌కు న్యాయస్థానం జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఈ తీర్పుపై తాను సంతృప్తి చెందలేదని అన్నారు. "జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించిన కేసులో దోషికి మరణశిక్ష విధించాలని మేమంతా డిమాండ్ చేశాం. కానీ, అలా జరగలేదు. ఈ కేసును బెంగాల్ పోలీసుల నుంచి బలవంతంగా సీబీఐకి బదిలీ చేశారు. ఒకవేళ ఈ కేసు దర్యాప్తు బెంగాల్ పోలీసుల చేతుల్లోనే ఉంటే దోషికి మరణశిక్ష పడేలా శాయశక్తులా ప్రయత్నించేవారు. అసలు విచారణ ఎలా జరిగిందో తెలియదు. రాష్ట్ర పోలీసులు విచారించిన ఇలాంటి అనేక కేసుల్లో దోషులకు మరణశిక్ష పడింది. ప్రస్తుత తీర్పు సంతృప్తికరంగా లేదు" అని విలేకరుల ఎదుట సీఎం మమత పేర్కొన్నారు.

### నేను ఏ నేరం చేయలేదు: సంజయ్ రాయ్

కోల్‌కతా: దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్ కోర్టులో తన వాదనను వినిపించాడు. శిక్ష ఖరారు చేయడానికి ముందు తన వాదనను వినిపించుకోవడానికి జడ్జి అతడికి అవకాశం కల్పించారు. తాను ఏ నేరం చేయలేదని సంజయ్ కోర్టుకు విన్నవించాడు. "నేను ఈ నేరం చేయలేదు. ఏ కారణం లేకుండానే నన్ను ఇందులో ఇరికించారు. నన్ను దోషిగా నిలబెట్టారు. ఈ కేసుకు సంబంధించి పలు ఆధారాలు ధ్వంసమయ్యాయని నేను విన్నాను. నన్ను ఇరికించారో, లేదో దానినిబట్టి మీరే నిర్ణయించుకోండి. నాతో బలవంతంగా కాగితాలపై సంతకాలు చేయించారు. నేను అమాయకుడిని. నేను ఎప్పుడూ రుద్రాక్ష ధరిస్తాను. నేను నేరం చేసి ఉంటే. అది ఘటనాస్థలంలోనే ఊడిపోయి ఉండేవి. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. మీరు ఇవన్నీ చూశారు" అని అన్నాడు.

అతడి వాదనపై జడ్జి స్పందిస్తూ.. "నాతో మాట్లాడేందుకు దాదాపు సగం రోజు సమయం ఇచ్చాను. మూడు గంటలు మీ మాటలు విన్నాను. నా ముందు అభియోగాలు, సాక్ష్యాలు, దస్త్రాలు అన్నీ ఉన్నాయి. వాటిని పరిశీలించాను. వాటి ఆధారంగా మిమ్మల్ని దోషిగా తేల్చాను. మీరు ఇప్పటికే దోషి ఇప్పుడు శిక్ష గురించి మీ ఆలోచన ఏంటని మాత్రమే తెలుసుకోవాలనుకుంటున్నాను. మీ కుటుంబంలో మీతో ఎవరైనా సన్నిహితంగా ఉంటారా..?" అని అడిగారు. దానికి సంజయ్ బదులిస్తూ.. "లేదు సర్. నేను జైల్లో ఉన్నాను. నా దగ్గరకు ఎవరూ రాలేదు" అని చెప్పాడు. ఈసందర్భంగా సీబీఐ తరపు న్యాయవాది మాట్లాడుతూ... "ఇది చాలా అరుదైన కేసు. మరణించిన ఆ విద్యార్థిని ఎంతో ప్రతిభావంతురాలు, ఈ ఘటన సమాజాన్ని ఎంతగానో కలచివేసింది. ఆ తల్లిదండ్రులు తమ కుమార్తెను కోల్పోయారు. వైద్యులకే రక్షణ లేకపోతే.. ఇంకేం చేయాలి. మరణశిక్ష మాత్రమే సమాజంలో విశ్వాసాన్ని పునరుద్ధరించగలదు" అని వాదించారు.



## కర్తవ్యపథ్‌లో భారత్ ఆర్మీ డేర్‌డెవిల్స్ ప్రపంచ రికార్డు

న్యూఢిల్లీ: ఈనెల 26న జరిగే 76వ గణతంత్ర వేడుకలకు దేశ రాజధాని నగరంలోని కర్తవ్యపథ్ ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు విదేశీ ప్రముఖులతోపాటు పారాలింపిక్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, ఉత్తమ పనితీరు కనబరచిన గ్రామాల సర్పంచ్‌లు, చేనేత కళాకారులు, అటవీ, వన్యప్రాణి సంరక్షకులు ఇలా దాదాపు 10 వేల మంది ప్రత్యేక అతిథులను కేంద్రం ఆహ్వానించింది. ఇక గణతంత్ర వేడుకల్లో భాగంగా భారత ఆర్మీ ఇప్పటికే పలు విన్యాసాలు చేస్తోంది. ఈ క్రమంలో భారత ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది.

కదులుతున్న బైక్స్‌పై అత్యంత ఎత్తైన మానవ పిరమిడ్ (20.4 అడుగులు)ను నిర్మించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తద్వారా అసాధారణమైన ఫీట్‌ను సాధించింది. ఏడు మోటార్ సైకిళ్లపై 40 మంది 2 కిలోమీటర్ల మేర ప్రయాణించడం ద్వారా ఈ ఘనతను అందుకుంది. ఆర్మీలోని మోటార్ సైకిల్ రైడర్ డిస్‌ప్లే టీమ్‌ను 'డేర్ డెవిల్స్' అని పిలుస్తారు. ఈ టీమ్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. అంతేకాదు.. తమ ప్రదర్శనలతో అంతర్జాతీయ ప్రశంసలు కూడా అందుకుంది. ఈ టీమ్ ఇప్పటికే ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సహా 33 ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది.

### దేశంలో ఫస్ట్ ఎయిర్ ట్యాక్సీ ఆవిష్కరణ

న్యూఢిల్లీ: హైదరాబాద్, బెంగళూరు వంటి మహా నగరాల్లో జనాలు 'ఎయిర్ ట్యాక్సీ' ఎక్కే రోజులు రానున్నాయి. రోడ్డుమీద ఓ ఆటో లేదా ఓ ట్యాక్సీ ఎక్కినట్టుగా..'ఎయిర్ ట్యాక్సీ' ఎక్కి, గాలిలో ప్రయాణించే సదుపాయం రాబోతున్నది. ఇండియాలో మొట్టమొదటి ఎయిర్‌ట్యాక్సీ నమూనాను ఓ స్టార్టప్ కంపెనీ తాజాగా ప్రదర్శించింది. ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ఎయిర్ ట్యాక్సీ 'శూన్య'ను బెంగళూరుకు చెందిన ఏరోస్పేస్ స్టార్టప్ సర్లా ఏవియేషన్ ఆవిష్కరించింది. ఎయిర్ ట్యాక్సీ సేవలను 2028 నాటికి బెంగళూరు నగర పరిధిలో ప్రారంభిస్తామని కంపెనీ వెల్లడించింది.

## ప్రియుడిని హత్య చేసిన కేసులో యువతికి ఉరి శిక్ష

తిరువనంతపురం: ప్రియుడిని హత్య చేసిన కేసులో కేరళలోని తిరువనంతపురం న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసులో యువతికి ఉరి శిక్ష విధించింది. అంతేకాకుండా, ఆమెకు సహకరించిన బంధువులకు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.

తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాకు చెందిన గ్రీష్మ (24) తిరువనంతపురానికి చెందిన రాజ్ అనే యువకుడితో కొంతకాలం ప్రేమాయణం సాగించింది. ఈక్రమంలోనే 2022లో ఆమెకు ఆర్మీలో పనిచేసే మరో వ్యక్తితో పెళ్లి నిశ్చయమైంది. అయినప్పటికీ రాజ్‌తో ప్రేమను కొనసాగించింది. వివాహ సమయం సమీపిస్తుండడంతో అతడిని దూరం పెట్టేందుకు ప్రయత్నించింది. అయితే ఆమెను వదులుకునేందుకు రాజ్ నిరాకరించాడు.

దీంతో ప్రియుడి అడ్డును పూర్తిగా తొలగించుకునేందుకు హత్య చేయాలని నిర్ణయించుకుంది. రాజ్ను ఇంటికి పిలిచి అతడికి ఇచ్చిన జ్యూస్‌లో విషం కలిపింది. అది తాగిన అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ హత్యకు సంబంధించి సాక్ష్యాలను చెరిపివేసేందుకు ప్రయత్నించింది. తన కుటుంబసభ్యుల సహాయంతో హత్యకు



పాల్పడింది. ఈ ఘటన సంచలనంగా మారింది.

ఈ కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించిన తిరువనంతపురం కోర్టు ఇటీవల గ్రీష్మను దోషిగా తేల్చింది. తాజాగా ఆమెకు ఉరిశిక్షను ఖరారు చేస్తూ సంచలన తీర్పు వెలువరించింది. యువకుడి హత్యలో ఆమెకు సహాయం చేసిన కుటుంబ సభ్యులకు కూడా మూడేళ్లు జైలు శిక్ష విధించింది. తగిన సాక్ష్యాధారాలు లభించకపోవడంతో దోషి తల్లిని నిర్దోషిగా విడుదల చేసింది.

## శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత

తిరువనంతపురం: కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకర విళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. ఈనేపథ్యంలో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధికారులు వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు.

రెండు నెలల పాటు జరిగే మండల-మకర విళక్కు వార్షిక పూజల కోసం నవంబర్ 15న అయ్యప్ప ఆలయాన్ని పూజారులు తెరిచారు. మండల పూజ అనంతరం డిసెంబర్ 26న గుడిని మూసివేశారు. 41 రోజులపాటు సాగిన పూజల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజుల విరామం తర్వాత డిసెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు మళ్లీ ఆలయాన్ని తెరిచారు.

ఈ సీజన్‌లో అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు టీఏబీ తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని, ఆ తర్వాత మేల్శాంతి అరుణ్ కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని వెల్లడించారు. 'హరివరాసనం' పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశామని చెప్పారు. అనంతరం ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించామని తెలిపారు.






# దుర్భేద్య కోటలా దావోస్!

## మొదలైన ప్రపంచ ఆర్థిక సదస్సు

దావోస్: ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఈఎఫ్) వార్షిక సదస్సు సోమవారం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో మొదలైంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఈనెల 24 వరకు కొనసాగే సదస్సు కోసం ప్రపంచంలో శక్తిమంతమైన నేతలు, ఇతర రంగాల ప్రముఖులు దాదాపు 2,500 మంది వస్తుండటంతో దానికి తగ్గట్టుగా భద్రతపరమైన జాగ్రత్తలన్నీ తీసుకుంటున్నారు. వేలమంది పోలీసులకు అదనంగా దాదాపు ఐదువేల మంది స్విస్ సైనికులు భద్రత విధుల్లో పాల్గొంటున్నారు. అధునాతన డ్రోన్లు, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఆయుధాలను వీరు వినియోగిస్తున్నారు. అత్యంత కచ్చితత్వంతో కాల్పులు జరిపేవారిని, డ్రోన్లను అడ్డుకునే జామర్లను రంగంలో దించడంతోపాటు 24 గంటలూ తనిఖీలు నిర్వహిస్తూ గస్తీ కాస్తున్నారు. ప్రభుత్వాధినేతలకు, దేశాధినేతలకు వాయుసేన విమానాల ద్వారా సేవలందించనున్నారు.

మంచుతో స్కేయింగ్ చేసేవారితో సందడిగావుండే ఈ చిన్ని పట్టణం సదస్సు సమయంలో పూర్తిగా భద్రత బలగాల గుప్పిట్లోకి వెళ్లింది. స్విస్ సైనికులు ఈనెల 14 నుంచే రంగంలోకి దిగారు. 30వరకు వీరు విధుల్లో ఉంటారు. దావోస్‌నుంచి దాదాపు 46 కి.మీ. దూరంమేర గగనతల ఆంక్షలు విధించారు. స్విస్‌లోని ఏ విమానాశ్రయం నుంచీ రాకపోకలు జరగాలన్నా వాయుసేన నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. పైలట్ల చరిత్ర, విమానయాన సంస్థ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాకే ఇది లభిస్తుంది. హెలికాప్టర్లు, యుద్ధవిమానాలతో పౌరవిమానయాన వర్గాలకు అండగా స్విస్ సైన్యం ఉంటుంది. దావోస్ జనాభా 10వేలు. పర్యాటకుల సందడి మాత్రం ఏడాది పొడవునా కనిపిస్తుంది. ఆర్థిక సదస్సు సమయంలో ఇది గరిష్ఠ స్థాయికి చేరుతుంది.



# వణికిస్తున్న వాల్కెనో!

ఇండోనేసియా ప్రజలను మౌంట్ ఇబు అగ్నిపర్వతం వణికిస్తోంది. ఒక్క జనవరి నెలలోనే వెయ్యిసార్లు విస్ఫోటం చెందిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దీని తీవ్రత మరింత ఎక్కువగా ఉండొచ్చన్న హెచ్చరికల నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలను తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నార్త్ మలుకు ప్రావిన్స్‌లోని హల్మహేరా ద్వీపంలోని మౌంట్ ఇబు జనవరినుంచి విస్ఫోటం చెందుతూనే ఉంది. ఇప్పటివరకు దానినుంచి గాలిలోకి 0.3 కి.మీ. నుంచి 4 కి.మీ. వరకు బూడిద ఎగసిపడింది. తాజాగా ఆదివారం 1.5 కి.మీ. పైవరకు బూడిద కనిపించింది. మౌంట్ ఇబు అబ్జర్వేషన్ పోస్ట్ వరకు శబ్దం వినిపించిందని ఇండోనేసియా జియోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. ఇక ఒక్క ఆదివారమే 17సార్లు అగ్నిపర్వతం బద్దలైందని తెలిపింది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా చుట్టుపక్కల ఆరు గ్రామాల్లోని మూడు వేలమంది గ్రామస్థులు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే పలువురు గ్రామస్థులు అధికారుల హెచ్చరికలను పాటించేందుకు నిరాకరిస్తున్నారు. తమ పంటలను మధ్యలో వదిలి వచ్చేయడానికి వారు సిద్ధంగా లేరు. అయితే అధికారులు మాత్రం వారికి నచ్చజెబుతున్నారు. ఇండోనేసియాలోని క్రియాశీలక అగ్ని పర్వతాల్లో మౌంట్ ఇబు కూడా ఒకటి. అది గత జూన్‌నుంచి మరింత క్రియాశీలకంగా మారింది.

# గద్దెనెక్కిన పెద్దన్న

## అట్టహాసంగా ట్రంప్ ప్రమాణ స్వీకారం





అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు, అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. 1861లో అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్‌కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. దేశ, విదేశీ అతిథులతో క్యాపిటల్ హిల్ రోటుండా కిటకిటలాడింది.

ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు జో బైడెన్‌ను కలిసేందుకు ట్రంప్ శ్వేత సౌధానికి వెళ్లగా.. ఆయనకు జో బైడెన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం శ్వేతసౌధం నుంచి వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్లోని రోటుండా ఇండోర్లో జరిగే ప్రమాణస్వీకారోత్సవానికి జో బైడెన్, ట్రంప్ ఒకే వాహనంలో వెళ్లారు.

భారత్ తరఫున ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ తరఫున హాజరైన జైశంకర్.. ట్రంప్‌నకు మోదీ రాసిన లేఖను అందజేయనున్నారు. అమెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకార వేడుకకు భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే అరుదైన గౌరవం తనకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ దంపతులు సైతం హాజరయ్యారు.

పలువురు అమెరికా మాజీ అధ్యక్షులు సతీసమేతంగా వేడుకకు విచ్చేశారు. బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్, జార్జి డబ్ల్యూ బుష్, లారా బుష్ తదితరులు విచ్చేశారు. కమలా హ్యారిస్ ఈ వేడుకలో పాల్గొన్నారు. బరాక్ ఒబామా హాజరైనప్పటికీ మిషెల్ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందే ప్రకటించారు. ట్రంప్ ప్రమాణ స్వీకారం సందర్భంగా సంగీత కార్యక్రమాలు, పరేడ్‌లు ఆకట్టుకున్నాయి.

అమెరికా సుప్రీంకోర్టుకు చెందిన తొమ్మిదిమంది జడ్జిలు వేడుకకు హాజరయ్యారు. ట్రంప్ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న నేతలతో పాటు వివేక్ రామస్వామి, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకర్‌బర్గ్, టిమ్ కుక్, సుందర్ పిచాయ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యానికి 35మంది బలి

# చైనా వృద్ధుడికి మరణశిక్ష

చైనాలో ఇటీవల ఓ వ్యక్తి నిర్లక్ష్యంగా కారు నడిపి 35మంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో నిందితుడికి మరణశిక్ష పడగా.. న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడికి శిక్ష అమలు చేశారు. మరో కేసులో ఓ యువకుడికీ ఇదే విధంగా మరణశిక్ష అమలు చేసినట్లు చైనా అధికారిక మీడియా సీసీటీవీ వెల్లడించింది.

చైనాకు చెందిన ఫాన్ వీకియూ (62) అనే వ్యక్తి గతేడాది నవంబర్ 11న ఝుహాయ్ నగరంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ బయట నిర్లక్ష్యంగా కారు నడిపారు. అక్కడ వ్యాయామం చేస్తున్న వారిపై దూసుకెళ్లిన ఘటనలో 35మంది మరణించగా.. మరో 43 మంది గాయపడ్డారు. అనంతరం కారులో తనను తాను కత్తితో పొడుచుకుని ప్రాణాలు తీసుకునేందుకు యత్నించాడు. కోమాలోకి వెళ్లిన అతడిని ఆసుపత్రిలో చేర్చారు. ఇటీవలే విడాకులు తీసుకున్నాడని, భార్యతో జరిగిన ఆస్తి పంపకంలో అసంతృప్తికి గురవడంతోనే అతడు ఈ ఘోరానికి పాల్పడ్డాడని ప్రాథమిక విచారణలో తేలింది. ఈ కేసుపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు.. ఘటన అత్యంత ఘోరమైనదిగా పేర్కొంటూ నిందితుడికి మరణశిక్ష విధించింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడికి మరణశిక్ష అమలు చేసినట్లు చైనా అధికారిక మీడియా వెల్లడించింది.

చైనాలో ఇటువంటి దారుణాలు అరుదే అయినప్పటికీ గతేడాది అక్కడ ఈ తరహా ఘటనలు వరుసగా చోటుచేసుకోవడం గమనార్హం. జియాంగ్సు ప్రావిన్సులో గత నవంబర్‌లో ఓ యువకుడు కత్తులతో దాడికి పాల్పడిన ఘటనలో ఎనిమిది మంది మృతి చెందగా 17మంది గాయపడ్డారు.. ఈ కేసులో స్థానిక న్యాయస్థానం నిందితుడికి మరణశిక్ష విధించింది. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ఈ 21ఏళ్ల యువకుడికి కూడా మరణశిక్ష అమలు చేశారు.

# బందీల విడుదల షురూ..



అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గాజాలో ఆదివారంనుంచి అమల్లోకి వచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభం కావాల్సిన విరమణ.. విడుదల చేయాల్సిన ముగ్గురు మహిళా బందీల పేర్లను హమాస్ వెల్లడించలేదన్న కారణంతో మూడు గంటలు ఆలస్యమైంది. రోమి గోనెన్ (24), ఎమిలి దమారి (28), డొరోన్ స్టెయిన్ బ్రెచర్ (31)ను విడుదల చేస్తున్నట్టు హమాస్ ప్రకటించడంతో ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పులు 11.15 గంటల సమయంలో ఆగిపోయాయి. ఆరువారాలు సాగే ఈ తొలి దశ కాల్పుల విరమణలో తమ చెరలోని బందీలుగా ఉన్న 98మందిలో 33 మందిని హమాస్ విడతలవారీగా విడుదల చేస్తుంది. ఇందుకు ప్రతిగా దాదాపు రెండు వేలమంది పాలస్తీనా ఖైదీలను, నిర్బంధంలో ఉన్న గాజావాసులను ఇజ్రాయెల్ వదిలిపెట్టనుంది. తొలిరోజు ముగ్గురు మహిళా బందీలను గాజా సిటీలోని అల్-సరాయా స్క్వేర్ దగ్గర రెడ్ క్రాస్‌కు హమాస్ మిలిటెంట్లు అప్పగించారు. బందీలను రెడ్ క్రాస్ తమకు సురక్షితంగా అప్పగించినట్లు ఇజ్రాయెల్ ధ్రువీకరించింది.



# చివరి రోజంతా దక్షిణ కరోలినాలోనే బైడెన్

అమెరికా అధ్యక్షుడిగా గద్దె దిగబోతున్న జో బైడెన్ తన పదవీకాలంలో చివరిరోజైన ఆదివారమంతా దక్షిణ కరోలినాలో గడిపారు. 2020లో డెమోక్రటిక్ ప్రైమరీ ఎన్నికల్లో నెగ్గినప్పటి నుంచి ఆ ప్రాంతంతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉంది. అక్కడి నుంచి ఆయన ప్రస్థానం శ్వేతసౌధానికి చేరింది. పదవి ముగుస్తున్న తరుణంలో ఆయన వీడ్కోలు ప్రసంగం చేయనున్నారు భార్య జిల్ బైడెన్తో కలిసి ఆయన రాయల్ మిషనరీ బాప్టిస్ట్ చర్చిని సందర్శించి మార్టిన్ లూథర్కింగ్ జూనియర్ గురించి మాట్లాడనున్నారు. 1760-1808 మధ్య ఆఫ్రికానుంచి అమెరికాకు బానిసలుగా వచ్చిన వేలమందిని స్మరించుకుంటూ అంతర్జాతీయ ఆఫ్రికన్ అమెరికన్ మ్యూజియాన్ని బైడెన్ సందర్శిస్తారు. గతంలో తన విజయానికి కారకులైనవారికి అక్కడి నుంచి కృతజ్ఞతలు తెలియజేస్తారు. శ్వేతసౌధాన్ని బైడెన్ ఖాళీచేసి వెళ్లడానికి, ట్రంప్ అందులోకి రావడానికి కావాల్సిన ఏర్పాట్లను ఐదు గంటల్లో పూర్తి చేయాల్సి ఉండటంతో సంబంధిత సిబ్బంది తలమునకలై ఉన్నారు. ఈ మొత్తం ప్రక్రియ గురించి తనకు అవగాహన ఉందని, అంతా పక్కాగా జరగాల్సి ఉంటుందని ట్రంప్ సతీమణి మెలానియా ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ చెప్పారు. గద్దె దిగబోతున్న అధ్యక్షుడు, నూతనాధ్యక్షుడు కలిసి శ్వేతసౌధం నుంచి క్యాపిటల్ భవంతికి వెళ్తారు. మరుక్షణం వారివారి వ్యక్తిగత సామగ్రి సహా అంతటినీ సిబ్బంది ఎక్కడికక్కడ సర్దుతారు. నిజానికి ఈ ఏర్పాట్లన్నీ గత నవంబరు నుంచే మొదలైనా సోమవారంతో అన్ని విధాలా పూర్తికానున్నాయి.

# భవిష్యత్ దృష్టితోనే వైస్ కెప్టెన్‌గా గిల్: అశ్విన్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ప్రకటించిన భారత జట్టుకు వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను నియమించడాన్ని దిగ్గజ స్పిన్నర్, భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ సమర్థించాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ప్రకటించిన సమయంలో వైస్ కెప్టెన్సీపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. చివరికి రోహిత్ శర్మకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్‌ను నియమిస్తూ సెలెక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుంది. దీంతో భవిష్యత్తులో వన్డే జట్టును నడిపించే అవకాశం తొలుత గిల్‌కు ఇస్తారన్న ప్రచారం మొదలైంది. గతేడాది జింబాబ్వేతో టీ20 సిరీస్‌కు గిల్ సారథ్యంలో భారత్ వెళ్లిన సంగతి తెలిసిందే. శ్రీలంకతో జరిగిన వన్డే, టీ20 సిరీస్‌లకూ గిల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. తరువాత పేలవ ఫామ్‌తో జట్టులో స్థానంతోపాటు ఉప నాయకత్వమూ కోల్పోయాడు. ఇప్పుడు మళ్లీ గిల్‌కు వన్డేల్లో వైస్ కెప్టెన్సీ దక్కింది. ఎందుకు అతడికి ఆ బాధ్యతలు అప్పగించామనేది కూడా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ మేనేజ్మెంట్ నిర్ణయాన్ని అభినందించాడు.



భవిష్యత్తును అంచనా వేసి గిల్‌కు అవకాశం ఇచ్చినట్లు విశ్లేషించాడు. గతంలో కొన్ని సిరీస్‌ల్లోనూ అతడు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు కాబట్టి, అతడికి ఇవ్వడం సరైనది అనే వాదన ఉంది. టెస్టుల్లోనూ వైస్ కెప్టెన్సీ చేసినట్లు గుర్తు. భవిష్యత్తులో ఎవరికి నాయకత్వ బాధ్యతలు అప్పగించవచ్చో అంచనా వేసుకునే మేనేజ్‌మెంట్ అన్ని విధాలుగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు అని అశ్విన్ పేర్కొన్నాడు. శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ప్రకటించడంతో ఫైనల్ 11లో అతడికి చోటు దక్కడం ఖాయమే. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ కు సూర్య కు డిప్యూటీగా అక్షర్ పటేలును సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ విషయానికొచ్చేసరికి రవీంద్ర జడేజాతోపాటు అక్షర్ పటేల్ తుది జట్టులో స్థానం కోసం పోటీలో ఉన్నాడు. వీరిద్దరిలో ఒకరికే అవకాశం రావచ్చు. భవిష్యత్తులో శుభ్‌మన్ గిల్ కెప్టెన్ అయితే విరాట్, బుమ్రా నుంచి సూచనలు, సలహాలు తీసుకోవాలి. అప్పుడే నాయకుడిగా మరింత రాటుదేలేందుకు అవకాశం ఉంటుందని అశ్విన్ వెల్లడించాడు.



## లక్నో కెప్టెన్‌గా పంత్

ఊహించిందే జరిగింది. ఐపీఎల్-2025 సీజన్‌కు లక్నో సూపర్ జెయింట్స్ తమ కెప్టెన్‌ను ప్రకటించింది. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధర వెచ్చించి సొంతం చేసుకున్న రిషబ్ పంత్‌ను కెప్టెన్ నియమిస్తున్నట్లు ఫ్రాంచైజీ తెలిపింది. పంత్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు సోమవారం కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంత్ కూడా గొయెంకాతో కలిసి పాల్గొన్నాడు. గతేడాది నవంబర్లో జరిగిన మెగా వేలంలో పంత్‌ను లక్నో ఏకంగా రూ.27 కోట్లకు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఢిల్లీ సారథిగా బాధ్యతలు నిర్వర్తించిన అతడికి కెప్టెన్సీని అప్పగించేందుకే లక్నో అంత మొత్తం పెట్టిందని అప్పట్లోనే వార్తలొచ్చాయి. వెస్టిండీస్ ఆటగాడు నికోలస్ పూరన్ కూడా లక్నో కెప్టెన్సీ రేసులో ఉన్నట్లు ప్రచారం జరిగినా పంత్ వైపే యజమాన్యం మొగ్గుచూపింది. రిషబ్ పంత్ ఐపీఎల్లో అత్యంత విలువైన ఆటగాడు మాత్రమే కాదు అత్యుత్తమ ఆటగాడు. ప్రస్తుతం ఐపీఎల్లో మహేంద్రసింగ్ ధోనీ, రోహిత్ శర్మను విజయవంతమైన కెప్టెన్లు అని చెబుతారు. నా మాటలు గుర్తుంచుకోండి. 10-12 ఏళ్ల తర్వాత పంత్ కూడా వారి సరసన చేరుతాడని సంజీవ్ గోయెంకా ధీమా వ్యక్తం చేశాడు.

## అమ్మాయిల విజయం వెనుక తెలుగోడు!

ఖోఖో వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకున్న భారత మహిళల జట్టు విజయంలో ఒక తెలుగోడి పాత్ర ఉండడం విశేషం. అతడి పేరు ఇస్లావత్ నరేష్. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా, ధర్మారం మండలం, బంజరపల్లి తండా నరేష్ స్వస్థలం. నరేష్ ప్రస్తుత భారత జట్టుకు సహాయ కోచ్. 1995లో ఆటగాడిగా కెరీర్ ప్రారంభించిన నరేష్ 2015లో ఎన్ఐఎస్ శిక్షణ పూర్తి చేసి కోచ్‌గా మారాడు. దక్షిణమధ్య రైల్వేలో 2016లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సంపాదించి తొలుత ఆ జట్టుకు సహాయ కోచ్‌గా ఆతర్వాత భారత రైల్వే జట్టు చీఫ్ కోచ్‌గా అంచెలంచెలుగా ఎదిగాడు. తాజాగా ఖోఖో వరల్డ్‌కప్ నెగ్గిన భారత మహిళల జట్టుకు సహాయ కోచ్‌గా, స్కిల్ అనలైజర్‌గా క్రీడాకారుల ప్రదర్శనను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, వారి తప్పులను, బలహీనతలను సరిచేస్తూ దేశానికి తొలి ప్రపంచ కప్‌ను అందించడంలో నరేష్ కీలకపాత్ర పోషించాడు. జట్టు ఫుట్‌వర్క్, డైవింగ్ పద్ధతులు మెరుగుపరచుకోవడంలోనూ నరేష్‌ది ప్రధాన భూమిక.



## రహానే కెప్టెన్సీలో ఆడనున్న రోహిత్

పదేళ్ల తర్వాత తిరిగి రంజీ ట్రోఫీలోకి అడుగు పెడుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తనకన్నా జూనియర్ నాయకత్వంలో ఆడాల్సిన పరిస్థితి వచ్చింది. జమ్మూ కశ్మీర్‌తో ఈ నెల 23న జరిగే మ్యాచ్‌లో రోహిత్ ఆడనున్నాడు. అతడితో పాటు భారత స్టార్లు యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్, శివమ్ దూబె, శార్దూల్ ఠాకూర్ కూడా రంజీల్లో ముంబై జట్టు తరఫున ఆడేందుకు సిద్ధమవుతున్నారు. అయితే రంజీల్లో కమ్‌బ్యాక్ ఇస్తున్న వేళ హిట్‌మ్యాన్ రోహిత్, తన కంటే కెరీర్‌లో జూనియర్ ఆటగాడి సారథ్యంలో బరిలోకి దిగాల్సిన పరిస్థితి నెలకొంది.

జమ్మూ కశ్మీర్‌తో జరిగే మ్యాచ్‌లో రోహిత్ శర్మ కేవలం బ్యాటర్‌గా మాత్రమే బరిలోకి దిగనున్నాడు. ముంబయి టీమ్‌కు అజింక్యా రహానే సారథ్యం వహించనున్నాడు. హిట్‌మ్యాన్ కేవలం బ్యాటర్‌గానే ఆడనుండటం, రహానే కెప్టెన్సీ చేయనుండటం చర్చనీయాంశంగా మారింది. రోహిత్‌తో పోలిస్తే రహానె దాదాపు రెండేళ్లు జూనియర్. హిట్‌మ్యాన్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి వచ్చిన టైమ్‌లో రహానె అప్పుడప్పుడే దేశవాళీ క్రికెట్‌లోకి వచ్చాడు. అలాంటప్పుడు జూనియర్ సారథ్యంలో రోహిత్ ఎందుకు ఆడుతున్నాడనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇది అతడ్ని అవమానించినట్లేనని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు.

ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు లేని సమయంలో టీమిండియా ఆటగాళ్లంతా దేశవాళీల్లో ఆడాల్సిందేనని భారత క్రికెట్ బోర్డు ఇటీవల నిబంధన తీసుకొచ్చిన



సంగతి తెలిసిందే. అందుకే 10 ఏళ్ల తర్వాత రోహిత్ కూడా రంజీ బరిలోకి దిగుతున్నాడు. ఇక మీదట కూడా టెస్టు, వన్డే మ్యాచులు లేనప్పుడు రోహిత్ డొమెస్టిక్ క్రికెట్ ఆడటం ఖాయం. అలాంటప్పుడు అతడు ఆడే మ్యాచులకు ముంబై కెప్టెన్‌గా అతడ్నే నియమించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇంత అవమానం కరెక్ట్ కాదనే కామెంట్స్ వస్తున్నాయి. అయితే రహానె సారథ్యంలో ముంబై ఎన్నో అద్భుత విజయాలు సాధించిందని.. ప్రతి ఆటగాడి బలాబలాలు అజింక్యాకు తెలుసునని, ఎక్కువ మ్యాచులకు అందుబాటులో ఉంటాడు కాబట్టి అతడ్ని కెప్టెన్‌గా కంటిన్యూ చేయడం కరెక్టేననే అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. కెప్టెన్సీ చేయకపోయినా ఐపీఎల్‌లో మాదిరిగా ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ రోహిత్ టీమ్‌కు పెద్దదిక్కుగా ఉంటాడని నిపుణులు అంటున్నారు.



## అమెరికాలో పరిచయం ప్రేమగా మారి..

### - నీరజ్ చోప్రా, హిమాని పెళ్లి వెనక కథ


భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఇటీవల ఓ ఇంటివాడయ్యాడు. జనవరి 16న హిమాని మోర్‌తో అతడి వివాహం జరిగింది. సిమ్లాలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో హిమాని మెడలో మూడుముళ్లు వేశాడు నీరజ్. అయితే, వివాహమైన రెండు రోజులకు ఈ విషయాన్ని ప్రకటించి అభిమానులను ఆశ్చర్యంలో ముంచెత్తాడు. నీరజ్ పెళ్లిచేసుకున్న హిమాని ఎవరా.. అని చాలామంది నెట్టింట వెతికేస్తున్నారు. హిమాని సొంత ఊరు హరియాణాలోని సోనిపట్ జిల్లా లర్సౌలీ. ఆమె టెన్నిస్ క్రీడాకారిణి. ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటోంది. నీరజ్, హిమాని మొదటగా అమెరికాలో కలుసుకున్నారట. తర్వాత ఇద్దరూ ప్రేమలో పడ్డారని నీరజ్ బంధువు సురేంద్ర చోప్రా తెలిపారు. వీరిద్దరి రిలేషన్ షిప్‌నకు ఇరుకుటుంబాలు ఆమోదం తెలిపాయని, వివాహానికి సంబంధించిన నిర్ణయం రెండు నెలల క్రితమే తీసుకున్నట్లు సురేంద్ర వెల్లడించారు. సిమ్లాలో జనవరి 14 నుంచి 16 వరకు వివాహ వేడుకలు జరిగాయని, పెళ్లి జరిపించిన పురోహితుడికి నీరజ్ చోప్రా ఎవరో కూడా తెలియదని సురేంద్ర తెలిపారు. నీరజ్ చివరిసారిగా గతేడాది సెప్టెంబర్లో జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్లో పోటీ పడి రెండో స్థానంలో నిలిచాడు. టోక్యో ఒలింపిక్స్‌లో ఈ స్టార్ జావెలిన్ త్రోయర్ స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించగా.. నిరుడు పారిస్ ఒలింపిక్స్‌లో రజతం గెలిచాడు.

# మనోడు అని నమ్మితే.. నా మనోభావాలతో ఆడుకున్నాడు!

## సచిన్ టెండూల్కర్ ఆవేదన

16 నవంబర్, 2013.. ఈ తేదీని భారత క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మర్చిపోరు. 24 ఏళ్ల పాటు టీమిండియా బ్యాటింగ్ భారాన్ని మోసిన మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ జెంటిల్మన్ గేమ్ నుంచి నిష్క్రమించిన రోజు అది. వాంఖడే స్టేడియంలో సొంత అభిమానుల మధ్య వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్‌తో అతడు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. సచిన్ చివరి ఇన్నింగ్స్, అతడికి ప్రత్యర్థి జట్టు గార్డ్ ఆఫ్ ఆనర్ ఇవ్వడం, భారత ఆటగాళ్లు తమ భుజాలపై సచిన్‌ను మోస్తూ వెళ్లడం, సచిన్ పిచ్‌ను ముద్దాడటం, అభిమానులు.. సచిన్.. సచిన్ అంటూ ఎమోషనలైన దృశ్యాలు ఇంకా అభిమానుల కళ్ల ముందే కదలాడుతున్నాయి. అయితే ఆ రోజు ఓ ఘటన తనను చాలా ఇబ్బంది పెట్టిందని వాపోయాడు సచిన్.

కెరీర్‌లో చివరి టెస్ట్ మ్యాచ్‌ను తాను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నాడు సచిన్. తన తల్లి సమక్షంలో ఆడటం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నాడు. ఆ క్షణాలు మళ్లీ రావన్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో కెమెరామెన్ తనను తీవ్రంగా



ఇబ్బంది పెట్టాడని వాపోయాడు మాస్టర్ బ్లాస్టర్. అతడు తన మనోభావాలతో ఆడుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. మ్యాచ్ జరుగుతోంది మన దగ్గర కాబట్టి కెమెరామెన్ మనోడు అని నమ్మితే.. అతడు ప్రత్యర్థి విండీస్‌కు ఫేవర్‌గా పని చేసినట్లు అనిపించిందన్నాడు.

**భావోద్వేగానికి గురయ్యా..**

'నా ఆఖరి మ్యాచ్‌లో నేను బ్యాటింగ్‌కు దిగే టైమ్‌లో భావోద్వేగానికి గురయ్యా. వెస్టిండీస్ జట్టు నన్ను చాలా గౌరవించింది. స్టేడియంలోని ప్రేక్షకులు హర్షధ్వానాలతో స్వాగతించారు. అయితే కెమెరామెన్ మాత్రం నా ఎమోషన్స్‌తో ఆడుకున్నాడు. చివరి ఓవర్‌కు ముందు అతడు మా అమ్మతో పాటు భార్య అంజలి, పిల్లల్ని బిగ్ స్క్రీన్‌లో చూపించాడు. దీంతో నేను బ్యాటింగ్‌పై సరిగ్గా ఫోకస్ చేయలేకపోయా. ఎమోషన్స్ నుంచి బయటపడలేకపోయా. మళ్లీ కుదురుకునేందుకు కొంచెం టైమ్ పట్టింది. కెమెరామెన్ వెస్టిండీస్‌కు సపోర్ట్‌గా ఉన్నట్లు అనిపించింది. బహుశా అతడికి విండీస్ పాస్‌పోర్ట్ ఇచ్చారేమో?' అని సచిన్ చెప్పుకొచ్చాడు.



బ్లోఅప్

మృణాల్ ఠాకూర్

## చిక్కుల్లో కాంతారా ప్రీక్వెల్..



కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1'. ప్రస్తుతం ఈ సినిమా షూట్ కర్ణాటకలోని గవి గుడ్డ, హేరూరు అటవీ ప్రాంతాల్లో జరుగుతోంది. సినిమా చిత్రీకరణ కారణంగా అటవీ ప్రాంతం నాశనమవుతోందంటూ స్థానికులు పోలీసులను ఆశ్రయించారు. గ్రామ శివార్లలోని ఖాళీ మైదానాల్లో షూట్ చేసుకోవడానికి అధికారులు అనుమతి ఇచ్చినప్పటికీ చిత్రబృందం అక్రమంగా అటవీ ప్రాంతంలో షూట్ చేస్తుందని, అంతేకాకుండా పేలుడు పదార్థాలు కూడా ఉపయోగిస్తుందని స్థానికులు ఆరోపణలు చేశారు. దీనివల్ల అటవీ ప్రాంతంలో ఉండే మూగ జీవాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయమై స్థానికులు చిత్రబృందాన్ని సంప్రదించగా.. ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన ఓ యువకుడిపై చిత్రబృందం దాడి చేసిందని పేర్కొంటూ స్థానికులంతా పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు యెసలూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పోలీసులు దీనిపై త్వరితగతిన స్పందించి, చర్యలు తీసుకోకపోతే తాము హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని స్థానికులు తెలిపారు.



## అందుకు బాధగా ఉంది..

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకుని బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. సెన్సార్ విషయంలో పలు ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ చిత్రం ఎట్టకేలకు జనవరి 17న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కంగన యాక్టింగుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు మెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలోనే కంగన తాజాగా ఓ వీడియో రిలీజ్ చేశారు. తన చిత్రాన్ని ఆదరిస్తున్న వారికి ధన్యవాదాలు చెప్పారు.

"నా తరపున, జీ స్టూడియోస్ తరపున మా చిత్రాన్ని ఆదరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మా చిత్రంపై మీరు ఎంతో ప్రేమను కనబరుస్తున్నారు. మీ ఆదరణ చూసి మాటలు రావడం లేదు. అయితే, పంజాబ్‌లో మా సినిమాపై నిషేధం విధించడం నన్ను ఒకింత బాధకు గురిచేసింది. ఒకానొక సమయంలో నా చిత్రాలు ఆ రాష్ట్రంలో బాగా ఆడేవి. కానీ, ఇప్పుడు నా సినిమా అక్కడ విడుదల కూడా కాలేదు. బ్రిటన్, కెనడాలో ఉంటున్న కొంతమంది ఆ రాష్ట్రవాసులు ఈ చిత్రంపై వ్యతిరేకత చూపిస్తున్నారని నా దృష్టికి వచ్చింది. సినిమా చూడాలని ఆసక్తి చూపించే వారిపైనా దాడి చేస్తున్నారని తెలిసింది. కొంతమంది వ్యక్తుల కారణంగా ఈ రకమైన విద్వేషాలు ఏర్పడుతున్నాయి. నాలోని దేశభక్తికి నిదర్శనంగా దీనిని రూపొందించా. ఇది మనల్ని ఏకం చేస్తుందా? లేదా? అనే విషయాన్ని సినిమా చూసి మీరే తెలుసుకోండి" అని కంగన చెప్పారు.

## నీక్.. ఏం తీశారు సార్..!



ధనుష్ దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'నిలవుక్కు ఎన్ మేల్ ఎన్నడి కోబం' (నీక్). తాజాగా దీనిని వీక్షించిన నటుడు ఎస్‌జె సూర్య.. చిత్రబృందాన్ని ముఖ్యంగా ధనుష్ మేకింగ్ స్టైల్‌ను మెచ్చుకుంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. 'అంతర్జాతీయ నటుడు, దర్శకుడు ధనుష్ 'నిలవుక్కు ఎన్ మేల్ ఎన్నడి కోబం' సినిమా చూసే అవకాశం నన్ను వరించినందుకు సంతోషిస్తున్నా. జెన్-జెడ్ తరానికి చెందిన కథ బావుంది. ఫన్, ఎమోషనల్, విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకున్న సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత మిమ్మల్ని ఒక ప్రశ్న అడగాలని ఉంది సర్. నటుడు, దర్శకుడిగా వరుస సినిమా షూట్స్‌తో బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫీల్‌గుడ్ చిత్రాన్ని మీరెలా రూపొందించగలిగారు. అది కూడా 'రాయన్' పూర్తైన వెంటనే దీనిని ఎలా పూర్తి చేశారు. వాట్ ఏ డైరెక్షన్. ఈ సినిమాతో వెండితెరకు పరిచయమవుతోన్న యువ నటీనటులకు కంగ్రాట్స్, మీరందరూ చాలా చక్కగా యాక్ట్ చేశారు" అని పేర్కొన్నారు. 2017లో విడుదలైన 'పా పాండి'తో దర్శకుడిగా ధనుష్ తొలి అడుగు వేశారు. పవిష్, అనిఖ సురేంద్రన్, ప్రియా ప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమే 'నిలవుక్కు ఎన్ మేల్ ఎన్నడి కోబం'. ఇందులోని 'గోల్డెన్ స్పారో' పాట యువతను విశేషంగా ఆకట్టుకుంది. ఫిబ్రవరి 21న ఇది విడుదల కానుంది. తెలుగులో ఇదే చిత్రాన్ని 'జాబిలమ్మ నీకు అంత కోపమా' పేరుతో విడుదల చేయనున్నారు. మరోవైపు, ధనుష్ ప్రస్తుతం 'కుబేర, 'ఇడ్లీ కడై'తోపాటు ఇళయరాజా బయోపిక్‌లో కూడా యాక్ట్ చేస్తున్నారు.

## పరమశివుడిగా అక్షయ్‌కుమార్

నటుడు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ తెరకెక్కుతోన్న చిత్రం 'కన్నప్ప'. 'మహాభారత' సిరీస్‌ని తెరకెక్కించిన ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది. ప్రీతి ముకుందన్ కథానాయిక, ఇందులో ఎంతో కీలకమైన పరమశివుడి పాత్రలో బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను పరిచయం చేస్తూ చిత్రబృందం కొత్త పోస్టర్ షేర్ చేసింది. మహాదేవ్ పాత్రలో నటించడంపై అక్షయ్ ఆనందం వ్యక్తంచేశారు. ఇది తనకెంతో ప్రత్యేకమన్నారు. భారీ బడ్జెట్, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో సినిమాను నిర్మిస్తున్నారు. మొదట ఈ చిత్రాన్ని ప్రకటించినప్పుడు ప్రభాస్ నయనతారలు శివపార్వతులుగా కనిపించనున్నారని టాక్ వినిపించింది. అయితే కాజల్ పార్వతీదేవిగా కనిపిస్తున్నారని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో శివుడిగా బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ నటించారు. ఇక ఇందులో ప్రభాస్ నంది పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మోహన్ లాల్, శివరాజ్ కుమార్, ఆర్ శరత్కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సే మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.




'కన్నప్ప' చిత్రం అత్యధిక భాగాన్ని న్యూజిలాండ్లో చిత్రీకరించారు. అక్కడే ఈ సినిమా షూట్ చేయడానికి గల కారణాన్ని చెన్నైలో జరిగిన ప్రెస్‌మీట్లో చిత్రబృందం తెలియజేసింది. "ఈ చిత్ర కథ మూడో శతాబ్ద కాలం నాటిది. ఆనాటి ప్రకృతి రమణీయతను చిత్రంలో చూపించాల్సి ఉండడంతో న్యూజిలాండ్లో చిత్రీకరణ చేపట్టాం" అని చెప్పింది. ఏప్రిల్ 25న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## అర్జున్‌కి గాయాలు

బాలీవుడ్ హీరో అర్జున్ కపూర్, నిర్మాత జాకీ భగ్నానీకి గాయాలయ్యాయి.. 'మేరే హస్బెండ్‌కి బీవీ' సినిమా సెట్లో జరిగిన ప్రమాదంలో వీరిద్దరూ గాయపడ్డారు. జనవరి 18న ప్రమాదం జరిగినట్లు చిత్రబృందం తాజాగా తెలిపింది. అదృష్టవశాత్తూ సెట్లో ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదని ప్రకటించింది. సెట్లో సీలింగ్ కూలిపోవడంతో ప్రమాదం జరిగినట్లు మూవీ యూనిట్ తెలిపింది. ఈ ప్రమాదంపై ఫెడరేషన్ ఆఫ్ వెస్టర్న్ ఇండియా సినీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు తివారీ స్పందిస్తూ ప్రాణనష్టం జరగలేదని వెల్లడించారు. "షూటింగ్ జరుగుతున్న సమయంలోనే ప్రమాదం జరిగింది. సీలింగ్ కూలడంతో కొందరికి గాయాలయ్యాయి. వారిలో హీరో అర్జునకపూర్, నిర్మాత జాకీ భగ్నానీ కూడా ఉన్నారు. నిర్వహణ లోపం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. భద్రతా కారణాల దృష్ట్యా ఆ ప్రదేశంలో షూటింగును నిలిపివేశాం" అని చెప్పారు. ఈ ప్రమాద ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు కూడా తెలిపారు. ఇక షూటింగ్ నిర్వహిస్తోన్న పురాతన భవనంలో భద్రత విషయాన్ని సరిగా పరిశీలించని ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్‌ను కూడా సంజాయిషీ లేఖ అడిగినట్లు తివారీ వెల్లడించారు. ప్రమాదంలో అర్జున్‌కపూర్, జాకీ భగ్నానీకి స్వల్పగాయాలైనట్లు తెలుస్తోంది. ఘటన తర్వాత సైఫ్‌ను పరామర్శించడం కోసం అర్జున్ ఆసుపత్రికి వచ్చారు.